1St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 6 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 6 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-

# రాష్ట్ర అభివృద్ధికి సహాకరించండి

## ఢిల్లీలో అమిత్ షా, నిర్మలా సీతారామన్‌లను కలిసిన సీఎం చంద్రబాబు



- దేశంలో తొలిసారిగా ఈ తరహా విధానం..
- ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- కేంద్రమంత్రులతో వరుస భేటీలు
- రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై వారితో చర్చ
- చంద్రబాబు వెంట రాష్ట్ర ఎంపీలు
- వరుస సమావేశాలో ఫుల్ బిజీ
- తాజాగా గడ్కరీని కలిసి ఏపీకి రావాల్సిన నిధులపై చర్చ

**ఢిల్లీ**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఢిల్లీ ఎయిర్ పోర్టులో ఆయనకు టీడీపీ ఎంపీలు స్వాగతం పలికారు. అనంతరం చంద్ర బాబు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లను - మిగతా3లో



## జగన్‌ను క్షమించి వదిలేస్తున్నా..

ప్రతిపక్ష హెూదాపై తనపైనే అసత్య ప్రచారం తప్పుడు ప్రచారానికి తెరదించేందుకు రూలింగ్ ఇవ్వాలని నిర్ణయించా కాని.. అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు



**అమరావతి**

ప్రతిపక్ష హెూదాపై నిరాధార ఆరోపణలతో వైకాపా ఎమ్మెల్యే జగన్ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. బుధవారం సభ ప్రారంభం కాగానే ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష హెూదాపై వైకాపా ఎమ్మెల్యే జగన్ హైకోర్టుకు కూడా వెళ్లారు. న్యాయ ప్రక్రియ కొలిక్కి వచ్చేవరకు వేచి చూద్దామకున్నా. ఇటీవల జగన్, వైకాపా సభ్యులు చేసిన వ్యాఖ్యలు నా దృష్టికి వచ్చాయి. ఎంతటివారిపైనైనా అసత్యాలు ప్రచారం చేసే ధోరణితో జగన్ వ్యవహరిస్తున్నారు. వారు చేస్తున్న ఆరోపణలు గందరగోళానికి దారి తీస్తున్నాయి. స్పీకర్‌కు - మిగతా3లో



## రాహుల్ గాంధీకి కోర్టు రూ.200 జరిమానా..

- స్వాతంత్ర్య సమరయోధుడు వీర్‌సావర్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను రాహుల్‌పై పరువు నష్టం దావా కేసు
- లక్నోలోని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు కావాల్సి ఉంది.
- కానీ రాహుల్ కోర్టు విచారణకు గైర్హాజరయ్యారు.
- ఏప్రిల్ 14న కోర్టు విచారణకు తప్పని సరిగా హాజరు కావాల్సిందేనని ఆదేశాలు

## ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు

- కృత్రిమ మేధతో కూడిన విద్యా విధానానికి అధిక నిధులు
- కేంద్ర బడ్జెట్‌లో కేటాయించినట్లు ప్రధాని వెల్లడి
- పెట్టుబడులు, విద్యుత్ రంగ సంస్కరణల అంశంపై వీడియో సమావేశంలో ప్రధాని నరేంద్రమోదీ
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



**అమరావతి**

కేంద్ర బడ్జెట్–ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులు, విద్యుత్ రంగ సంస్కరణల అంశంపై వివిధ కేంద్ర, రాష్ట్ర అధికారులుతో నిర్వహించిన వెబ్ నార్ వీడియో సమావేశంలో ఢిల్లీ నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడి పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధాని మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 లో భాగంగా భారత దేశాన్ని 5 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఇన్వెస్టుమెంట్ ఇన్ ఎకానమీ అంశానికి సంబంధించి ఆయన మాట్లాడుతూ నాణ్యతతో కూడిన వైద్య సేవలను క్షేత్రస్థాయి వరకూ తీసుకువెళ్ళాలనేదే - మిగతా3లో

## మళ్లీ వార్తల్లోకి బోఫోర్స్ కేసు

- కుంభకోణం రూ.64 కోట్లు..
- దర్యాప్తుకు రూ.250 కోట్లు..
- బోఫోర్స్ లంచం కుంభకోణం దర్యాప్తులో ఇది కొత్త మలుపు
- దర్యాప్తు పునఃప్రారంభించేందుకు సీబీఐ రంగం సిద్ధం
- తాజాగా, మైఖేల్ హెర్ష్‌మన్ నుంచి సాక్ష్యం సేకరించేందుకు కీలక ముందడుగు



## మ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు

ఖరారు చేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్
ఎన్నికైన తర్వాత మంత్రి పదవి

**అమరావతి**

జనసేన పార్టీ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే కోటా అభ్యర్థిగా నాగబాబు పేరును ఖరారు చేశారు. ఈ మేరకు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ బుధవారం అధికారికంగా ప్రకటించారు. కొద్దిరోజుల కిందట ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాల్లో రెండు తెదేపా, ఒకటి భాజపా తీసుకున్నాయి. రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక సమయంలో నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోబోతున్నట్లు తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటించారు. పవన్ కల్యాణ్ కోరిక మేరకు తొలుత ఆయన్ను మంత్రివర్గంలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక స్థానం ఆయన కోసం కేటాయించారు.



# ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు

-మొదటిపేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆదిశగా తగిన ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు.కేంద్ర బడ్జెట్లో కృత్రిమ మేధతో కూడిన విద్యా విధానానికి అధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు.హెల్తు టూరిజం ప్రమోషన్ కు కూడా బడ్జెట్లో అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందని ప్రధాని నరేంద్ర మోడి అన్నారు. ఈవీడియో సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అంతర్%-%రాష్ట్ర ప్రసార సామర్థ్యాన్ని పెంచుకోవడానికి తగిన ప్రోత్సాహకాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రణాళికాబద్ధమైన పునరుత్పాదక ఇంధన సామర్థ్యాలు మరియు గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులకు అనుసంధానించవచ్చని తెలిపారు. విద్యుత్ రంగం మన దేశ మౌలిక సదుపాయాలకు వెన్నెముక, ఇది ఆర్థిక వద్ధికి మరియు మెరుగైన జీవన నాణ్యతకు అవసరమన్నారు.రాష్ట్రాలలో విద్యుత్ గ్రిడ్ యొక్క సామర్థ్యం, విశ్వసనీయత మరియు సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో విద్యుత్ రంగ సంస్కరణలలో రాష్ట్రాంతర ప్రసారాన్ని పెంచడం ఒక కీలకమైన అంశమని విజయానంద్ చెప్పారు.అదే విధంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి విద్యుత్ ఉత్పత్తి 100 రెట్లు పెరిగినప్పటికీ, పెరుగుతున్న డిమాండ్ కు తగిన విధంగా నిరంతర సంస్కరణలు అవసరమని తెలిపారు.ప్రసార నష్టాలను తగ్గించడానికి మరియు గ్రిడ్ స్థిరత్వాన్ని పెంచడానికి ఆధునిక ప్రసార మౌలిక సదుపాయాలలో మరిన్ని పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.డిస్కమ్ల ఆర్థిక స్థిరత్వానికి అధిక నష్టాలను పరిష్కరించి బిల్లింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం మరియు సకాలంలో టారిఫ్ సవరణలను నిర్ధారించడం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



పునరుత్పాదక ఇంధన సామర్థ్యం విస్తరణకు వాతావరణ లక్ష్యాలను చేరుకోవడానికి, ఇంధన వనరులను వైవిధ్యపరచడానికి భారతదేశం యొక్క క్లీన్ ఎనర్జీ పరివర్తనను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు.అదే విధంగా ఇంధన రంగంలో ప్రభుత్వ%-%ప్రైవేట్ భాగస్వామ్యాలు మరింత పెరగాలన్నారు.వినియోగదారుల భాగస్వామ్యం కింద ఇంధన పరిరక్షణ మరియు స్మార్ట్ మీటరింగ్ చొరవలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు.రాష్ట్రాలలో విద్యుత్ గ్రిడ్ యొక్క సామర్థ్యం, విశ్వసనీయత మరియు సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో విద్యుత్ రంగ సంస్కరణలలో రాష్ట్రాంతర ప్రసారాన్ని పెంచడం ఒక కీలకమైన అంశమన్నారు.స్థిరమైన అభివద్ధిని నడిపించడానికి, ప్రసార నష్టాలను తగ్గించడానికి మరియు ఆర్థిక వద్ధికి మద్దతు ఇవ్వడానికి చివరికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరియు దేశం రెండింటికీ ప్రయోజనం చేకూర్చడానికి ఆంధ్రప్రదేశ్ ఈ అవకాశాన్ని పయోగించుకోవడానికి కట్టుబడి ఉందని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి

-మొదటిపేజీ తరువాయి

కలిశారు. ఏపీకి చెందిన పలు అంశాలపై వారితో చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలు, అమరావతి, పోలవరం తదితర అంశాలపై కేంద్రమంత్రులతో మాట్లాడారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు సీఎం రమేశ్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఏపీకి ఆర్థికంగా మరిన్ని వెసులుబాట్లు కల్పించే అంశంపై నిర్మలా సీతారామన్‌తో సీఎం, ఆర్థిక మంత్రి చర్చలు జరిపారు. ఇటీవలే ఏపీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ వివరాలను ఆమెకు వివరించారు. క్యాపిటల్ ఎక్స్‌పెడించర్ నిధుల కోసం ప్రత్యేకంగా వీజీఎఫ్ స్కీం ప్రవేశపెట్టడంపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. దేశంలో తొలిసారిగా ఈ తరహా విధానం ఉందన్న చర్చల్లో భాగంగా నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వీజీఎఫ్ స్కీంలో భాగంగా కార్పస్ ఫండ్ నిమిత్తం రూ. 2 వేల కోట్లు కేటాయించామని సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల వివరించారు. వివిధ మార్గాల్లో ఇప్పటి వరకు అందించిన సాయంపై నిర్మలా సీతారామన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఇక పైనా ఇదే తరహా సహకారం ఉండాలని.. వీలైనన్ని కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేసేందుకు సిద్దంగా ఉన్నామని, తమకు నిధులు కూడా అదే స్థాయిలో వచ్చేలా చూడాలని కేంద్ర ఆర్థిక మంత్రిని సీఎం చంద్రబాబు, మంత్రి పయ్యావుల కోరారు.




పెండింగ్ ప్రాజెక్టులపై చర్చ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. కేంద్ర మంత్రులతో వరుసగా సమావేశమవుతున్నారు. తొలుత కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో, ఆ తర్వాత కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీ అయ్యారు. తాజాగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. ఏపీకి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టులపై ఆయనతో చర్చించారు. ఈ సమావేశంలో చంద్రబాబుతో పాటు కూటమి ఎంపీలు కూడా పాల్గొన్నారు. చంద్రబాబుతో సమావేశంపై నితిన్ గడ్కరీ కూడా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం కొనసాగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష చేపట్టామని వెల్లడించారు.

ఈ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారని గడ్కరీ వెల్లడించారు.

# 5 ఎమ్మెల్సీ ఎన్నికలకు భారీగా ఆశావహులు

**విజయవాడ :** ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి మొదలైంది. గ్రాడ్యుయేట్లు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియడం, ఎమ్మెల్యేల కోటా భర్తీకి నోటిఫికేషన్ వెలువడటంతో అభ్యర్థుల ఎంపిక కసరత్తు మొదలైంది. జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని అంగీకారం కుదిరింది.ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక నేపథ్యంలో సోమవారం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సోమవారం భేటీ అయ్యారు. ఈ భేటీలో నాగబాబు అభ్యర్థిత్వం ఖరారైనట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు సహా పలు అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు, అభ్యర్థుల ఎంపికపై ఇద్దరూ కొద్ది సేపు చర్చించినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.ప్రస్తుతం ఎన్ని కలు జరగనున్న ఐదు స్థానాల్లో ఒక దానిని నాగబాబుకు ఇవ్వాలని నిర్ణయించారు. రాజ్యసభ ఎన్నికల సమయంలోనే నాగబాబు పేరు చర్చకు వచ్చింది. అంతకు ముందు టీటీడీ ఛైర్మన్ రేసులో కూడా వినిపించింది. రాజ్యసభ ఎన్నికల సమయంలో నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని ప్రకటించారు. సీఎం చంద్రబాబు అసెంబ్లీలో కూర్చుని ఉండగా.. పవన్ కల్యాణ్ ఆయన వద్దకు వెళ్లారు.అసెంబ్లీలో కొద్ది నిమిషాలు మాట్లాడుకున్న తర్వాత ఇద్దరూ కలిసి సీఎం ఛాంబర్‌కు వెళ్లారు. బడ్జెట్లో వివిధ శాఖలకు కేటాయింపుల పై పవన్ కల్యాణ్ తన అభిప్రాయాలు ముఖ్యమంత్రితో చెప్పినట్టు తెలుస్తోంది.మే నెల నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ పథకాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రహదా రుల పనులు చాలా వరకు చేశామని.. తాగునీటి సరఫరాపై ఎక్కువ దృష్టి




పెట్టామని చంద్రబాబుకు పవన్ వివరించారు.ఉపాధి హామీ ద్వారా రాష్ట్రానికి ఎక్కువ నిధులు రాబట్టుకుని పెద్దఎత్తున పనులు చేయాల్సిన అవసరంపై చర్చించారు. రాష్ట్రంలో ఉద్యోగాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రికి పవన్ కల్యాణ్ సూచించారు.ప్రస్తుతం మండలిలో జనసేన తరపున పిడుగు హరిప్రసాద్ ఎమ్మెల్సీగా ఉన్నారు. అదే సామాజిక వర్గానికి చెందిన నాగబాబును ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేశారు. మంత్రి వర్గంలో ప్రస్తుతం పవన్‌తో పాటు కందుల దుర్గేష్ ఉన్నారు. నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని ఇప్పటికే ప్రకటించడంతో మూడో మంత్రి పదవి కూడా జనసేనలో అదే సామాజిక వర్గానికి దక్కనుంది.టీడీపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఆశిస్తున్న వారి జాబితా భారీగా ఉంది. ఎన్నికల పొత్తులో భాగంగా సీట్లు దక్కని వారంతా ఎమ్మెల్సీ అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. వీరిలో మాజీ మంత్రులు కూడా ఉన్నారు. చంద్రబాబును, లోకేష్‌ను ప్రసన్నం చేసుకోడానికి ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, అశోక్ బాబు వంటి నేతలుఎమ్మెల్సీ స్థానం కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు.ఎమ్మెల్సీ ఆశిస్తున్న పలువురు నేతలు అసెంబ్లీలో చక్కర్లు కొడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లను ప్రసన్నం చేసుకోవాలని తహతహలాడుతున్నారు. ఖాళీ అవుతున్న ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ సోమవారం మొదలైంది.యనమల రామకృష్ణుడు, బీటీ నాయుడు, ఆశోక్బాబు, దువ్వారపు రామారావు, జంగా కృష్ణమూర్తిల పదవీకాలం ఈ నెల 28తో ముగుస్తోంది. శాసనసభలో కూటమి పార్టీలకే అన్ని స్థానాలను దక్కించుకునే అవకాశం ఉంది. ఒక స్థానాన్ని జనసేనకు కేటాయించడంతో మిగిలిన నాలుగు స్థానాలపై పోటీ తీవ్రంగా ఉంది. బీజేపీ కూడా ఒక స్థానాన్ని కోరే అవకాశం ఉంది.మాజీ మంత్రులు కేఎస్ జవహర్, పీతల సుజాత, కేఈ ప్రభాకర్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, విశాఖకు చెందిన మహ్మద్ నజీర్ అసెంబ్లీలో దర్శనం ఇచ్చారు. దువ్వారపు రామారావుకు మళ్లీ అవకాశం కల్పించాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరాలని విశాఖ జిల్లాకు చెందిన ఎమ్మె ల్యేలు రాత్రి సమావేశమై నిర్ణయించారు. శాసనసభ ఎన్నికల్లో పొత్తులతో పోటీ చేసే అవకాశం కోల్పోయిన వారంతా ఎమ్మెల్సీ కోసం పోటీపడుతున్నారు.

## జగన్‌ను క్షమించి వదిలేస్తున్నా..

-మొదటిపేజీ తరువాయి

దురుద్దేశాలు ఆపాదించడం సభా నియమాల ఉల్లంఘన కిందికి వస్తాయి. దేవుడు తిరస్కరించిన వరాన్ని పూజారి నుంచి ఆశించడం తప్పు అని అయ్యన్న వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే సరైన సంఖ్యా బలం ఉండాలని చట్టం చెబుతోంది. 175 మంది సభ్యులున్న శాసనసభలో కనీసం 18 మంది సభ్యుల బలం ఉంటే తప్ప ప్రతిపక్ష హోదా రాదు. అంటే కనీసం 10 శాతం సభ్యులు ఉంటేనే ప్రతిపక్ష హోదా వస్తుందనే నిబంధనను గతంలో జగనే సభలో ప్రస్తావించారు. ఇవన్నీ తెలిసీ జగన్ చేసిన ప్రేలాపనలను సభాపతి హోదాలో క్షమించి వదిలేస్తున్నా. అభియోగాలు, ప్రేలాపనలు, బెదిరింపులతో జగన్ నాకు గత ఏడాది జూన్ 24న లేఖ రాశారు. ప్రతిపక్ష హోదా కావాలంటూ హైకోర్టును కూడా ఆశ్రయించారు. తనకు ప్రతిపక్ష హోదా ఇచ్చేలా సభను ఆదేశించాలని న్యాయస్థానాన్ని కోరారు. జగన్ పిటిషన్ ఇప్పటికీ విచారణకు తీసుకోవాలా.. వద్దా అనే దశలోనే ఉంది. అయినా ప్రతిపక్ష హోదాపై ఆయన అసత్యాలు ప్రచారం చేస్తూనే ఉన్నారు. తప్పుడు ప్రచారానికి తెరదించేందుకు రూలింగ్ ఇవ్వాలని నిర్ణయించా. సభకు దూరంగా ఉంటున్న ఎమ్మెల్యేలు.. ప్రజలు తమను ఎందుకు గెలిపించారో ఆలోచించాలి. సభకు రాకుంటే

తమ నియోజకవర్గ ప్రజల సమస్యలు ఎవరు లేవనెత్తుతారు? ఇవన్నీ గ్రహించి సభకు రావాలని వైకాపా సభ్యులను కోరుతున్నా అని స్పీకర్ పేర్కొన్నారు.

## ప్రైవేట్ పనుల్లో బెజవాడ పోలీసులు



**విజయవాడ :** సోషల్ మీడియా, యూ ట్యూబర్లతో దోస్తీ చేస్తున్న బెజవాడ పోలీసులు ప్రజల వ్యక్తిగత గోప్యతతో చెలగాటాలు ఆడుతున్నారు. గత కొన్ని నెలలుగా సాగుతున్న ఈ వ్యవహారంలో కొందరు పోలీసులే వీడియోలు రికార్డు చేసి ప్రైవేట్ వ్యక్తులకు షేర్ చేయడం చర్చనీయాంశంగా మారింది.విజయవాడలో ట్రాఫిక్ చలాన్లు, నిబంధనల ఉల్లంఘన, హెల్మెట్ లేకుండా వాహనాలను నడిపే వారిని పోలీసులు ప్రశ్నించే వీడియోలు ఇటీవల కాలంలో వైరల్ అవుతున్నాయి. మహిళలు, వృద్ధులు, ఉద్యోగుల వాహనాలను తనిఖీ చేసే సమయంలో నిబంధనల్ని ఉల్లంఘిస్తే వారికి జరిమానా విధిస్తున్నారు. జరిమానాలతో పాటు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారి వీడియోలను పోలీసులే సోషల్ మీడియాలో షేర్ చేయిస్తున్నారు.ట్రాఫిక్ నిబంధనల్ని కఠినంగా అమలు చేసే విషయంలో ఎవరికి అభ్యంతరం లేకున్నా, చలానాలను విధించే సమయంలో పోలీసులు బాడీ కెమెరాలతో రికార్డు చేస్తున్న వీడియోలు, మొబైల్ ఫోన్లలో రికార్డు చేసే వీడియోలను యూ ట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లతో షేర్ చేస్తున్నారు. ఈ తరహా వీడియోలు వైరల్ అవుతున్నాయి.తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని సైతం మీడియా ముందు ప్రవేశ పెట్టే సమయంలో ముసుగులు వేసి చూపించే పోలీసులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే వారి విషయంలో వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాపిక్ కూడళ్ల వద్ద సాధారణంగా విఐపి మూమెంట్ ఉంటే తప్ప పోలీసులు కనిపించరు. రద్దీ సమయాల్లో జనం ఎవరి బాధలు వారు పడాల్సిందే.ట్రాఫిక్ నియంత్రణ సంగతి ఎలా ఉన్నా నిత్యం ఉదయం, సాయంత్రం చలాన్లు రాయడం మాత్రం విధిగా చేపడుతున్నారు. ట్రాఫిక్ జరిమానాలు మార్చి 1 నుంచి గణనీయంగా పెరిగాయి. ఈ క్రమంలో ప్రతి ట్రాఫిక్ పీఎస్ పరిధిలో పోటాపోటీగా చలాన్లు విధిస్తున్నారు. మద్యం సేవించి పట్టుబడే వారిని న్యాయస్థానంలో హాజరు పరిస్తే రూ.10వేల జరిమానాతో పాటు జైలు శిక్షలు కూడా విధిస్తున్నారు.ట్రాఫిక్ చలాన్లు వసూలు చేసే క్రమంలో పోలీస్ అధికారులు ఉద్దేశ పూర్వకంగా వాటిని సొంత పబ్లిసిటీ కోసం వాడుకుంటున్నారు. కానిస్టేబుళ్లతో వీడియోలు తీయించుకుని సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు షేర్ చేస్తున్నారు. ఆ వీడియోల్లో హెల్మెట్ పెట్టుకోని యువతీ యువకుల్ని పోలీసులు మందలించడం, హెచ్చరించడం వంటివి కూడా ఉంటున్నాయి. జరిమానాలు చెల్లించక పోతే వాహనాలను సీజ్ చేస్తున్నారు.పోలీసులు రికార్డు చేసే వీడియోలను న్యాయస్థానాల్లో సాక్ష్యాలుగా మాత్రమే పరిగణించాల్సి ఉండగా పబ్లిసిటీ కోసం సోషల్ మీడియా వేదికలపై షేర్ చేయడం, వారి ముఖాలను అందరూ గుర్తించేలా షేర్ చేస్తున్నారు. పోలీసుల అధికారిక హ్యాండిల్స్‌లో కూడా మహిళలు, మైనర్ల ఫోటోలను ముఖాలను గుర్తించేలా షేర్ చేస్తున్నారు. పోలీసుల తనిఖీల సందర్భంగా యువతులు, విద్యార్థినులు, మహిళల్ని ప్రశ్నిస్తున్న ఫోటోలను బహిరంగ వేదికలపై షేర్ చేస్తున్నారు.విజయవాడ సీపీగా కాంతి రాణా తాతా, డీసీపీ విశాల్ గున్నీలు ఉన్న సమయంలో సొంత పబ్లిసిటీ కోసం కొన్ని యూ ట్యూబ్ ఛానళ్లను ప్రోత్సహించారు. పర్సనల్ వీడియోలతో పబ్లిసిటీ చేయించడం, యువతలో గుర్తింపు తెచ్చుకోవడం కోసం వీటిని కొందరు అధికారులు ఉపయోగించే వారు. ఈ తరహా వీడియోలకు మిలియన్లలో వ్యూలు, వేలల్లో లైక్‌లు వస్తున్నాయి తద్వారా అయా ఛానళ్లకు భారీగా ఆదాయం కూడా లభిస్తోంది. ఏపీ పోలీస్ శాఖ వీడియోలను బయటి వారికి షేర్ చేయడం వాటితో ప్రైవేట్ వ్యక్తులకు ఆదాయం పొందడంపై అధికారులు కిమ్మనడం లేదు.పోలీస్ అధికారులు విధుల్లో ఉన్న సమయాల్లో క్లోజప్ షాట్స్, డ్రోన్ షాట్స్ తో సినిమాటిక్ ఎఫెక్ట్‌లతో పబ్లిసిటీ చేయించుకునే వారు. ఆ తర్వాత అధికారులు మారినా మిగిలిన వారు కూడా వాటిని అనుసరించడం మొదలు పెట్టారు. సీఐ స్థాయి అధికారుల నుంచి డీసీపీల వరకు ఇదే బాట పట్టారు. ప్రజల వ్యక్తిగత గోప్యతకు భంగమని తెలిసినా తీవ్ర నేరాలకు పాల్పడినట్టు సోషల్ మీడియాలో దోషులుగా చిత్రీకరిస్తున్నారు. ట్రాఫిక్ చలాన్ల విధించే సమయంలో రికార్డు చేస్తున్న వీడియోలను సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలపై షేర్ చేయడంపై విజయవాడ ట్రాఫిక్ డీసీపీ వివరణ కోరినా స్పందించలేదు.

## గందరగోళంగా మారిన టౌన్ ప్లానింగ్

**నెల్లూరు :** ఏపీ మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ చెప్పేది ఒకటి ఆ శాఖలో జరిగేది మరొకటి? ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చేలా పలు నిర్ణయాలను .నారాయణ ప్రకటించారు. వంద గజాల్లోపు ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు మొదలుకుని అపార్ట్‌మెంట్ల నిర్మాణం వరకు భవన నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలకు చెక్ పెట్టేందుకు పలు నిర్ణయాలను ప్రకటించారు. అయితే మంత్రి నారాయణ చెప్పిన వాటిలో ఇప్పటి వరకు ఒక్క నిర్ణయం కూడా అమలు కాలేదు. తాజాగా గత వారం హైకోర్టు ఆదేశాలతో? పురపాలక శాఖ భవన నిర్మాణ నిబంధనలు మరింత కఠినతరం చేసింది.ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ విషయంలో ఇప్పటికే అమల్లో ఉన్న నిబంధనల్ని ఉల్లంఘిస్తే మరింత కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ చెప్పిన దానికి ఆ శాఖలో క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలకు పొంతన కుదరడం లేదు. దీనిపై భవన నిర్మాణ రంగంలో ఉన్న వారి నుంచి బహిరంగంగానే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.తాజాగా భవన నిర్మాణదారుల కోసం అందుబాటులోకి వచ్చిన కొత్త సాఫ్ట్ వేర్ తీసుకొచ్చినట్టు మంత్రి నారాయణ ప్రకటించారు. 18 మీటర్ల ఎత్తు లోపు నిర్మించే భవనాలకు స్వీయ ధ్రువీకరణ పత్రం సరిపోతుందని టౌన్ ప్లానింగ్ అధికారులతో సంబంధం లేకుండా సరైన పత్రాలు సమర్పిస్తే ఆటోమెటిక్ గా అనుమతులు మంజూరవుతాయని ప్రకటించారు. ఈ విధానం 2019 నాటికి విజయవాడలో అమల్లో ఉంది. అయితే ఆటోమెటిక్ అనుమతుల జారీ విధానాన్ని పూణేకు సంబంధించిన కంపెనీకి అప్పట్లో అప్పగించారు. ప్రభుత్వం భవన నిర్మాణదారులకు ఎవరి జోక్యం లేకుండా ఈ అనుమతులు జారీ చేసే ఉద్దేశంతో సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెడితే అందులో కూడా టౌన్ ప్లానింగ్ వేలు పెట్టింది.కార్పొరేషన్ల పరిధిలో అధికారుల్ని ప్రసన్నం చేసుకుంటేనే ఆన్‌లైన్‌లో అనుమతి జారీ అయ్యేలా మార్పులు చేశారు. దీంతో గత ఐదేళ్లలో భవన నిర్మాణదారులు నరకం అనుభవించారు. అన్ని రకాల ఫీజులు చెల్లించినా కొర్రీలు వేసి ముప్ప తిప్పలు పెట్టేవారు.



## దామచర్ల సత్యకి పుట్టిన రోజు శుభాకాంక్షలు

ఏపీ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్
జిల్లా అధ్యక్షుడు ఉబ్బా అశోక్

4

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 5)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8వ తేదీన మార్కాపురంకు రానున్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డితో కలిసి మార్కాపురంలోని ఎస్‌వికెపి కళాశాలలో జిల్లా అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్ల పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవ రాష్ట్ర స్థాయి కార్యక్రమం మార్కాపురంలో జరుగుతున్నందున సదరు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విచ్చేయుచున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కేటాయించిన విధులను తూచా తప్పకుండా పాటిస్తూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు, సభాస్థలంలో డయాస్, బ్యారికేడింగ్, విఐపి, జనరల్ పబ్లిక్, పార్కింగ్ ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమం జరుగుచున్నందున ఇతర జిల్లాల నుండి మహిళా








# ఘనంగా దామచర్ల సత్య పుట్టినరోజు వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 5)**

ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య 42వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఒంగోలులోని తన నివాసంలో సత్య ప్రత్యేక పూజలు చేశారు. తల్లిదండ్రులు దామచర్ల పూర్ణచంద్రరావు, విజయలక్ష్మి ఆశీస్సులు తీసుకున్నారు. వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా దామచర్ల సత్యను పలువురు అధికారులు, నాయకులు, అభిమానులు ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దామ చర్ల సత్య వల్లూరమ్మ దేవ స్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర తెలుగు యువ త అధికార ప్రతినిధి రామా గోపి, గ్రామ నాయ కుడు వజ్జ శీను విడివిడిగా ఏర్పాటు చేసిన కేక్ లను దామచర్ల సత్య కట్ చేశారు. అనం తరం ర్యాలీగా ఒంగోలు వచ్చారు దామచర్ల కంపెనీల వద్ద క్రేన్ సహాయంతో గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు, దామచర్ల కంపెనీ వద్ద సత్య అభిమా నులు ఏర్పాటుచేసిన బర్తడే కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేశారు అనంతరం వివిధ నియోజకవర్గాల నుండి వచ్చిన సత్య అభిమానులు, వివిధ పార్టీల నాయకులు అధికారులు, శుభాకాంక్షలు తెలియజేశారు. (తరువాయి 4లో...)







# హత్య కేసులోని ఐదుగురు నిందితులకు జీవిత ఖైదు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 5)**

హత్య కేసులోని ఐదుగురు నిందితులకు ఒంగోలు కోర్టు జీవిత ఖైదు విధించింది. నిందితులకు శిక్ష పడటంలో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు. పామూరుకు చెందిన షేక్ ఖాసింపీరా అనే వ్యక్తి తన కుమారుడు షేక్ మహబూబ్ బాషాతో కలిసి టెంట్ హౌస్ షాప్ పెట్టుకొని జీవిస్తున్నట్లు తన తమ్ముడు జిలాని అదే గ్రామానికి చెందిన మజున్స నయబా ఏ సున్నా అనే వ్యక్తిని బేల్దారి పనుల నిమిత్తం తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ జిల్లాకు తీసుకొని వెళ్లి అక్కడ కొన్ని దినములు పనిచేసి మేస్త్రీకి తెలియకుండా తన స్వగ్రామంకు వచ్చినట్లు, సదర విషయమై జిలాని మజున్స నయబా ప్రశ్నించగా ఘర్షణ జరిగినట్లు షేక్ ఖాసింపీరా (మృతుడు) మజున్స నయబా మందలించినట్లు దీంతో 2017 జనవరి 15న మధ్యాహ్నం షేక్ ఖాసింపీరా యొక్క మరొక తమ్ముడుతో గొడవపడి కొట్టినట్లు ఆ విషయమై షేక్ ఖాసింపీరా మరియు తన కుమారుడు మందలించినట్లు, అదే రోజు రాత్రి 8 గంటల సమయంలో తన టెంట్ హౌస్‌ను క్లోజ్ చేసి తిరిగి ఇంటికి వెళుతుండగా ఏ1 మజున్స నయబా ఏ సున్నా, ఏ2 మజున్సా రసూల్, ఏ3 ఏ మజున్సా బాబు, ఏ4 మజున్సా ఖాజా, ఏ5 ఏ మజున్సా మస్తాన్ ఏ మస్తాన్ సాహెబ్ ముద్దాయిలు షేక్ ఖాసింపీరా మరియు కుమారునిని కత్తితో, క్రికెట్ బ్యాట్‌తో దాడి చేసి తీవ్రంగా గాయపరచగా షేక్ ఖాసింపీరా అనే వ్యక్తి మరణించిన ఘటనలో పామూరు పోలీస్ స్టేషన్‌లో అప్పటి పామూరు స్టేషన్ ఎస్సై సాంబశివరావు కేసు నమోదు చేయగా అప్పటి పామూరు సీఐ రాజేష్ కుమార్ అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేసి రిమాండుకు పంపించి, కోర్టులో అభియోగపత్రం దాఖలు చేసారు. అనంతరం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై ప్రశాంతికుమారి ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్ట్‌లో సమయానుసారం హాజరు పరుస్తూ ప్రకాశం జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితులపై నేరనిరూపణ చేసినందున బుధవారం ఒంగోలు మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి డి రాములు నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ.7,500లు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్ట్‌లో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి పామూరు సీఐ రాజేష్ కుమార్, పామూరు ఎస్ఐ వి సాంబశివరావు, కోర్టు కానిస్టేబుల్స్ నారాయణలను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా దామచర్ల సత్య పుట్టినరోజు వేడుకలు










బ్రిలియంట్ సంస్థ చైర్మన్ న్యామతుల్లా భాష, డైరెక్టర్ అఖిల్ తన సిబ్బందితో కలిసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వెంకటరమణ నర్సింగ్ హోమ్ హాస్పటల్ అధినేత కామేపల్లి సీతారామయ్య, కామేపల్లి చంద్రశేఖర్, ఒంగోలు నగర పార్టీ అధ్యక్షులు కొటారి నాగేశ్వరరావు, హర్షిని విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, సరస్వతి కాలేజి ప్రిన్సిపాల్ సురేష్ బాబు, మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం, సీతమ్మ, నామినేని కిరణ్, బిజెపి నాయకులు పీవీ కృష్ణారెడ్డి, యోగయ్య యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.









## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే



హెచ్ఓడి ఈ కార్యక్రమానికి వస్తున్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి సందర్శించు స్టాల్స్ పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డితో కలసి రాయవరం వద్ద, ఎస్వికెపి కళాశాల, మార్కెట్ యార్డు, సౌజన్య కన్వెన్షన్ హాల్, తర్లుపాడు రోడ్డు సాయి బాలాజీ స్కూల్ వద్ద, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బోడపాడు వద్ద తదితర ప్రదేశాల్లో పర్యటించి బహిరంగ సభ, హెలిప్యాడ్ కోసం అనువైన స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, జడ్పీ సీఈవో చిరంజీవి, మార్కాపురం ఎమ్మెల్యే సోదరుడు కందుల రామిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు వక్కలగడ్డ మల్లిఖార్జున్, తాళ్ళపల్లి సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దామచర్ల సత్యకి పుట్టిన రోజు శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 5)

ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జన్మదిన వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా ఒంగోలులోని ఆయన నివాసంలో అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉబ్బా అశోక్, రాష్ట్ర నాయకులు మేకపాటి మాల్యాద్రిలు దామచర్ల సత్యను కలిసి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో యూనియన్ సభ్యులు ప్రతాప్, అశోక్, శ్రీనివాసరావు, వెంకట్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన ఈడి అద్దంకి శ్రీధర్‌బాబు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 5)

పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు పర్యటించారు. బుధవారం స్థానిక వేలం కేంద్ర కార్యాలయ ఆవరణలో జరిగిన రైతుల సమావేశానికి పొదిలి వేలం కేంద్ర నిర్వహణ అధికారి జి గిరిరాజు కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో దక్షిణ ప్రాంత తేలిక నేలల ప్రాంతీయ అధికారి ఎం లక్ష్మణరావు, గుంటూరు ప్రధాన కార్యాలయం ప్రొడక్షన్ మేనేజర్ కె వి రామాంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ వేలం ప్రారంభమునకు కావల్సిన ఏర్పాట్లను జాగ్రత్తగా చూసుకోవాలని మంచి బేల్స్ రైతులు తెచ్చుకునే విధంగా రైతులకు సమాచారం ఇవ్వాలని క్షేత్ర సిబ్బందికి సూచించారు. వేలం కేంద్రం ఆవరణలోని పలు విధములైన వసతులను రైతుల సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. సిబ్బందితో సమావేశం అనంతరం రైతులతో సమావేశం మందు మాట్లాడుతూ రైతులు ఈ సంవత్సరం మంచి గ్రేడింగ్ చేసుకొని మంచి కండిషన్‌తో టుబాకోని ఆ వేలం కేంద్రాల్లో తీసుకురావాలని కోరారు. మంచి ధరలు లభించాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా గత ఏడేళ్ల నుంచి పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా పని చేస్తూ శ్రీ అద్దంకి శ్రీధర్ బాబు, పదవి పదోన్నతి పై బదిలీ అయిన సందర్భంగా గత ఏడు సంవత్సరాలలో ఆయన రైతుల సంక్షేమం కోసం తీసుకున్న పలు నిర్ణయాలు గుర్తు చేసుకుని రైతులు సంతోషంతో ఆయనను ఘనంగా సన్మానించారు. రైతు సంఘ నాయకులు దండే వీరనారాయణ, ఆవులూరి కోటేశ్వరరావు, రేగుల వీరాంజనేయులు, సిద్దవరం బ్రహ్మయ్య, చంద్రశేఖర్, పుట్లూరు వారి పాలెం రామయ్య, తదితరులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సేవలను కొనియాడారు.











# మోడీది రైతు వంచన పాలన అడుగు అడుగునా అబద్దాల ప్రచారం

### ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా రాతపూర్వకంగా ఇచ్చిన హామీలకు తిలోదకాలు
### ప్రజలను మరింత పేదలుగా మారుస్తున్న మోదీ పాలన
### 21 మంది క్రోనీ క్యాపిటలిస్ట్‌లకు దేశ సంపదను దోచిపెట్టడమే లక్ష్యంగా పాలన
### సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నాలో వక్తలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 5)
దేశంలోని రైతులను వంచించి, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడమే లక్ష్యంగా దేశంలో ప్రధాని మోడీ పాలన సాగిస్తున్నారని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్, దువ్వూరి రామిరెడ్డి విజ్ఞాన సమితి,స్వాతంత్ర సమరయోధురాలు పొణక కనకమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆచార్య రంగా పేరిట రైతుబంధు అవార్డు గ్రహీత చుండూరి రంగారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలులోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక పాలనను నిరసిస్తూ బుధవారం ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా కన్వీనర్, రైతుబంధు అవార్డు గ్రహీత చుండూరి రంగారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ దేశంలో ప్రజల తలసరి ఆదాయం గణనీయంగా పెరిగితే 82 కోట్ల మంది ప్రజలకు చౌక దుకాణాల ద్వారా ఆహార ధాన్యాలను ఎందుకు పంపిణీ చేస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. 2014 ఎన్నికలకు ముందు విదేశీ బ్యాంకులలో ఉన్న దేశీయ నగదును వెనక్కి తెచ్చి ప్రతి కుటుంబానికి రూ. 15 లక్షల వంతున పంపిణీ చేస్తానని, ఎన్నికలలో గెలిచి 10 సంవత్సరాలు దాటిన 15 పైసలు కూడా వేసిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికలకు ముందు 2022 నాటికి దేశంలోని రైతాంగ ఆదాయం లెక్కింపు చేస్తానని ఎన్నికల హామీతో భ్రమింపజేసి ఓట్లు కొల్లగొట్టి, తిరిగి అధికారంలోకి వచ్చి వ్యవసాయ ఉత్పాదకాల ధరలను నూరు శాతానికి పెంచింది మీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. దీంతో రైతుల ఆదాయం పెరగక పోగా, మరింత సంక్షోభంలోకి నెట్టి వేయబడ్డారన్నారు. ఎప్పటికప్పుడు కొత్త భ్రాహ్మలలోకి ప్రజలు నిడుతూ, పాత హామీలకు తిలోచకాలు ఇస్తూ ప్రజలను మరింత మోసం చేస్తుంది బిజెపి ప్రభుత్వమని ధ్వజమెత్తారు. తన అనుకూలమైన క్రోనీ క్యాప్టిలిస్టులో చేత . జాతీయ మీడియాను కొనుగోలు చేయించి, అతిశయుక్తులతో కూడినఅబద్ధపు ప్రచారాలతో ప్రజలను నమ్మిస్తూ నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోడీ ప్రభుత్వం లిఖిత పూర్వకంగా పంటలకు డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు సి 2 ప్లస్ 50% మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కారన్నారు. కొత్తగా నూతన మార్కెటింగ్ చట్టాలతో వ్యవసాయ రంగాన్ని పూర్తిస్థాయిలో కార్పొరేట్ శక్తుల కబంధ హస్తాలలో పెట్టేందుకు మోడీ ప్రభుత్వం పూను కుందని ధ్వజమెత్తారు. దేశ రాజ్యాంగం ప్రకారం ఒక వ్యక్తికి ఒక ఓటు, ఓటుకు అందరికీ సమానమైన ఒకే విలువ కల్పించిందన్నారు. అయితే సహకార రంగంలో కార్పొరేట్ శక్తులు కొనుగోలు చేసే షేర్ల సంఖ్యను బట్టి ఓట్ల సంఖ్య గణనీయంగా పెంచడం, వారికి తగిన ప్రధాన్యత ఇవ్వటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. సహకార రంగాన్ని కూడా బతకనీయకుండా కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తారా అని ధ్వజమెత్తారు. దీనికి నాయకత్వం వహిస్తుంది కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా కాదా అని ప్రశ్నించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు లక్షల రూపాయలు రుణాలు ఇస్తూ, రుణాలు చెల్లించకపోతే మాఫీలు చేస్తూ లక్షల కోట్లు కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి పాలన తీరును ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన విధంగా బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జుజురి జయంతి బాబు, పమిడి వెంకట్రావు మాట్లాడుతూ గుంటూరు మిర్చి యార్డులో వ్యాపారులు మిర్చిని క్వింటా రూ. 13వేల నుండి 14వేల వరకు కొనుగోలు చేస్తుంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వం చే క్వింటా మిర్చి ధర మద్దతు ధర రూ. 11 వేల 781 రూపాయలు ప్రకటించటం ఏంటని ఎద్దేవా చేశారు. రైతుల పంటల గిట్టుబాటు ధరల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు. పోల్స్ సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పట్ల చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్లో రూ. 2000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కోడూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ జామాయిల్, సుబాబుల్ కర్రను పెరిగిన ధరలకు అనుగుణంగా కాకుండా, ఐటీసీ కూటమి మాటన రూ. వెయ్యి నుండి 1500 వరకు వ్యాపారులు ధరలు తగ్గించి కొనుగోలు చేయటం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం వెంటనే కలుగ చేసుకుని పెరిగిన ధరలు అనుగుణంగా సుబాబుల్ జామాయిల్ కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనూరి వెంకటేశ్వర్లు, ఏఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ సాయి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు రిటైర్మెంట్ తర్వాత కేంద్ర ప్రభుత్వం కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్ ఇస్తుందని ధ్వజమెత్తారు. సామాజిక పింఛన్లు పెట్టుకునేందుకు కూడా వీలు లేకుండా చేస్తుంది అన్నారు. మాటలు కోటలు దాటిస్తూ, చేతలలో గడప దాటలేని పరిస్థితిని సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి 1000 రూపాయలు పింఛన్ వద్దని, సామాజిక పింఛన్ కోసం అర్జీ పెట్టుకునేందుకు అనుమతించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎస్ డి సర్దార్, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ లలిత కుమారి, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రాజశేఖర్, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే హనుమంతరావు, అభ్యుదయ రచయిత పిన్నిక శ్రీనివాసరావు, పలువురు కార్మిక కర్షక నాయకులు పాల్గొని ఈనెల 10వ తేదీ గుంటూరులో జరిగే సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర స్థాయి ధర్నాను జయప్రదం చేసేందుకు జిల్లా నుండి విరివిగా పాల్గొనేందుకు ప్రజల సమాయత్తం చేయాలని నిర్ణయించారు.

## జగన్ వ్యాఖ్యలను ఖండించిన పూస రామాంజనేయులు




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 5)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పై,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డ మాచర్ల జనసేన పార్టీ సమన్వయకర్త. రామాంజనేయులు స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యుడు రామాంజనేయులు మాట్లాడుతూ బుధవారం జగన్మోహన్ రెడ్డి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మా నాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల గుండె చప్పుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గురించి, ఈ సైకో జగన్. పిచ్చి వ్యాఖ్యలు చేశారు. మేము కూడా చెప్తా ఉన్నాం, మా నాయకుడిని ఉద్దేశించి మీరు మాట్లాడిన మాటలు బదులుగా జగన్ మోహన్ రెడ్డి నువ్వు చెడుకి ఎక్కువ మంచికి తక్కువ న్యాయానికి తక్కువ అన్యాయానికి ఎక్కువని ఎద్దేవా చేశారు. నీ రాజకీయ జీవితం మొత్తం తెలుసు ప్రజలకు అవగాహన ఉంది. మాజీ సీఎం మీరు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మీకు తెలియపరుస్తూ పిచ్చి పిచ్చి వాక్యాలు చేస్తే రానున్న భవిష్యత్తులో ఈ 11 సీట్లు కాస్త ఒక్క సీటుకే పరిమితం కావలసి ఉంటుందని హెచ్చరిస్తూ, రాజకీయపరంగా ఏ విధంగా ఫైట్ చేయాలన్న మీతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## అపాచీ కార్మికులకు హెల్మెట్ తప్పనిసరి

### హెల్మెట్ లేనిదే నో ఎంట్రీ




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట, మార్చి 5)
ఏపీఐఐసీ పరిధిలో ఉన్న అపాచీ కంపెనీలోని కార్మికులు 17వ తేదీ నుండి క్రమం తప్పకుండా హెల్మెట్ ధరించి కంపెనీకి రావాలని హెచ్ఆర్ మేనేజ్మెంట్ తెలియజేశారు. పని కన్నా ప్రాణం మిన్న, అనే విషయాన్ని ప్రతి ఒక్క కార్మికుడు తెలుసుకొని, ఇంటి నుండి బయలుదేరే ముందే ఆలోచించి మనల్ని నమ్ముకుని ఒక కుటుంబం ఉందని మర్చిపోకుండా హెల్మెట్ ధరించి అపాచీ కంపెనీ రావాలని తెలియజేశారు.

## కొండూరు చెరువులో గుర్తుతెలియని మహిళ మృతదేహం



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట, మార్చి 5)
తిరుపతి జిల్లా తడ మండలం మాంబట్టు సెజ్ పరిధిలోని కొండూరు చెరువులో అనుమాన స్థితిలో మహిళ మృతదేహం చూసిన స్థానికుల తడ ఎస్సైకు సమాచారం ఇవ్వడంతో సూళ్లూరుపేట డిఎస్పి , సిఐ, ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకొని సంఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. మహిళ మృతి దేహాన్ని పరిశీలించి గత నాలుగు రోజులు ముందు హత్య జరిగి ఉండవచ్చుని, మృతురాలు ముఖం గుర్తుపట్టలేని విధంగా ఉండడంతో ఒడిస్సా నుంచి ఉద్యోగం కోసం ఆంధ్రకు వచ్చి ఉండవచ్చానని, వేరే కోణంలో కూడా పరిశీలించి నిందితులను త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు సూళ్లూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

## దామచర్ల సత్యకు జన్మదిన శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 5)
ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జన్మదిన వేడుకలు బుధవారం ఒంగోలులోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషాలు కలిసి శాలువా కప్పి, పూలమాలలు వేసి, బొకేలు అందించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

## పొగాకు బ్యారన్ దగ్ధం సుమారు రూ.3 లక్షల నష్టం

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 5)
మండలంలోని బద్వీడు చెర్లోపల్లి గ్రామంలో బుధవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించి పొగాకు బ్యారన్ దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ.3 లక్షలు మేర నష్టం వాటిల్లినట్టు బాధిత రైతులు మూల శ్రీనివాసరెడ్డి %o/శీ% కోటిరెడ్డి, తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం. బుధవారం మధ్యాహ్నం వరకు చేలో పనిచేసి అనంతరం భోజనానికి ఇంటికి వెళ్లారు. మధ్యాహ్నం 3 గం సమయం లో ఎవరు లేని సమయం బ్యారన్ నుంచి మంటలు ఎగసిపడి పొగాకు సహా బ్యారన్ మొత్తం కాలిబూడిదైంది. మంటలు పరిసర ప్రాంతానికి వ్యాపించకుండా స్థానికుల సహాయంతో అదుపుచేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో మార్కాపురం నుంచి నుంచి అగ్ని మాపక సిబ్బంది దోర్నాల వెళుతున్న సందర్భంగా చూసి అనంతరం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే బ్యారన్ పూర్తిగా మంటల్లో కాలిపోయిందని, ప్రమాదం ఏవిధంగా జరిగిందో కూడా అర్థం కావడం లేదని బాధితులు వాపోయారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఈ ప్రమాదం చేసి ఉంటారని ఆరోపిస్తున్నారు. గ్రామ రైతులు ఆ రైతు దుస్థితి చూసి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.





## అసెంబ్లీలో అందాల పోటీలు నిర్వహించాలి

### ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 5)
శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు క్రీడా పోటీలు నిర్వహిస్తామని స్పీకర్ ప్రకటించారు. పురుష ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా అందాల పోటీలు నిర్వహిస్తే జగన్మోహన్‌రెడ్డి తన 11 మంది బృందంతో వస్తారేమోనని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మగవాళ్ల అందాలను వర్ణించడం ఆయనకు అలవాటు కదా.. ఆయనకు ఇష్టమైన ఆ అందాల పోటీలైనా నిర్వహిస్తే అసెంబ్లీకి వస్తారేమోనని అనుకుంటున్నామని సోమిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## తలమల, ఉప్పలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 5)
మండలంలోని తలమల్ల, ఉప్పలపాడు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి డి సంధ్య మాట్లాడుతూ రైతులు వేసవికాలంలో నీటి వసతి ఉన్న రైతులు కూరగాయలు పండించుకుని ఆదాయాన్ని పొందాలని తెలిపారు. అనంతరం బొప్పాయి తోటలను పరిశీలించి తోటలలో ఆంత్రక్నోజ్ తెగులు కనిపిస్తుందన్నారు. ఈ తెగలు కారణంగా కొమ్మలు లేదా కాయలు లేదా పూతలు గోధుమ లేక నలుపు రంగుకు మారుతాయి. తేమ వాతావరణంలో ఈ తెగులు అధికంగా వ్యాప్తి చెందుతుంది. నివారణకు గాను తోటలో తెగులు సోకిన ,ఎండిన, ఆకులని సమీకరించి నాశనం చేయాలి. తర్వాత మొక్కలపై కాపర్ ఆక్సిక్లోరేడ్ లేదా కార్బన్డిజం లేదా క్లోరో తలోనిల్ రెండు గ్రాములు లీటర్ నీటి కలిపి మందిని మార్చుతూ అవసరాన్ని బట్టి రెండు నుంచి మూడు స్ప్రేలు చేయాలన్నారు. తోటలలో పరిశుభ్రత పాటించాలన్నారు. సమతుల సమగ్ర ఎరువుల్ని సకాలంలో అందిస్తూ సూక్ష్మదాతు లోపాల్ని ఎప్పటికప్పుడు సవరిస్తూ ఉండాలి. ఎదుగుదల పెంచుటకు గాను, యూరియా 10-20 గ్రా, పొటాషియం నైట్రేట్ 5 గ్రా, స్థూల పోషకాల మిశ్రమం (19-19-19) 5 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి వారం రోజులకు ఒక్కసారి పిచికారి చేసి మొక్కకు కావలసిన పోషకాలు అందించాలన్నారు. అలాగే సూక్ష్మ పోషకాల మిశ్రమం 2.5 గ్రా, 1 లీటరు నీటికి కలిపి పిచికారి చేసినట్లైతే సూక్ష్మ పోషకాల లోపాలను సవరించవచ్చు. తద్వారా ధృడంగా, ఆరోగ్యవంతంగా పెరిగిన మొక్కలు తెగుళ్ల తట్టుకొనే శక్తిని కలిగి వుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్, వ్యవసాయ అధికారి జైనులాబ్దిన్, వ్యవసాయ గ్రామ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.







# మెడికవర్‌లో రోగుల పునరావాస కేంద్రం




**నెల్లూరులో మొట్టమొదటిగా కార్పొరేట్ పునరావాస కేంద్రం**
**ఏర్పాటు చేసిన మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం**
**చికిత్స తర్వాత రోగి త్వరగా కోలుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు**
**పునరావాసకేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ కృష్ణకాంత్**







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 5)**

ఆసుపత్రిలో చేరిన వ్యక్తి వైద్య చికిత్సల అనంతరం రోగి త్వరగా కోలుకునేందుకు వైద్యుల పర్యవేక్షణలో అవసరమైన పునరావాస కేంద్రం నెల్లూరులోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఏర్పాటైంది. ఈ పునరావాస కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. మొట్టమొదటి సారిగా మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం హాస్పిటల్ ప్రాంగణంలోనే ఈ పునారావాస కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జిల్లా ప్రజలకు శుభ పరిణామమని పేర్కొన్నారు. ఈ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు రెడ్డితో కలిసి పునరావాస కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మీడియాతో మాట్లాడుతూ నెల్లూరులో మొట్టమొదటి సారిగా కార్పొరేట్ స్థాయిలో వైద్య సౌకర్యాలతో పాటు పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో కొనసాగే ఈ కేంద్రం చికిత్స పొందిన రోగులు త్వరగా కోలుకునేందుకు ఎంతో దోహదపడు తుందని ఆయన పేర్కొన్నారు. మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. అనంతరం మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బిందు రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఇప్పటి వరకూ ఏ హాస్పిటల్ కూడా పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. మొట్ట మొదటి సారిగా మెడికవర్ హాస్పిటల్స్‌లో ఏర్పాటు చేసినందుకు గర్వంగా ఉందన్నారు. చికిత్స పొందుతున్న వారికి, పొందిన తర్వాత రోగులకు ఈ కేంద్రం సంరక్షణగా ఉంటుందని వారు తెలిపారు. రోగి శారీరక, మానసిక సామర్థ్యాన్ని తిరిగి పొందేందుకు వంద శాతం ఈ కేంద్రం దోహదపడుతుందని పేర్కొన్నారు. క్యాన్సర్ లాంటి కొన్ని దీర్ఘకాలిక వ్యాధుల నుండి ప్రజలు త్వరగా కోలుకునే విధంగా ఈ పునరావాస కేంద్రంలో అనేక సౌకర్యాలు, పరికరాలు అందుబాటులో ఉన్నాయని, స్ట్రోకులు, వెన్నెముక సమస్యలు వచ్చే అవకాశం ఉన్న వారికి ఈ కేంద్రం ద్వారా అవి రాకుండా నిరోధించే అవకాశం ఉందని డాక్టర్ ధీరజ్ రెడ్డి, డాక్టర్ బింధు రెడ్డి లు వెల్లడించారు. ఫిజియో థెరపి, స్పీచ్ థెరఫి ఇలాంటి సౌకర్యాలు కూడా ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ పునరావాస కేంద్రంలో రోగిని 24 గంటలూ పర్యవేక్షించేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌ను డాక్టర్ ధీరజ్ రెడ్డి, డాక్టర్ బింధు రెడ్డిలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ యశ్వంత్ రెడ్డి, నర్సింగ్ హెడ్ శైలజ, మార్కెటింగ్ హెడ్ సతీష్, వైద్యులు, వైద్య సిబ్బంది, పిఆర్వో చందు వర్మ పాల్గొన్నారు.

## సింగరబొట్లపాలెంలో బాల సంరక్షణ, విద్య పై అవగాహన సదస్సు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 5)**

మండలంలోని పాత సింగరబొట్లపాలెం, కొత్త సింగరబొట్లపాలెంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవంలో భాగంగా బుధవారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి అధ్యక్షతన ఈసిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఐ టి సి వెంకటలక్ష్మి మాట్లాడుతూ పుట్టక నుండి 8 సంవత్సరాల వయసు వరకు ఉన్న ప్రారంభ బాల్య సంరక్షణ, విద్య చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ఇది పిల్లలలో మెదడు అభివృద్ధి యొక్క గణనీయమైన సమయాన్ని ప్రభావితం చేస్తుంది. నాణ్యమైన ఈసిసి ఈ జీవితాంతం మంచి ఆరోగ్యం, అభ్యాస విజయం సామాజిక భావోద్యోగ అభివృద్ధి , ఆర్థిక ఉత్పాదకు పునాది వేస్తుంది. తల్లిదండ్రులు పిల్లల సంరక్షణ ప్రయోజనాలు వంటి కుటుంబ స్నేహ పూర్వక విధానాలను విస్తరించడం వలన ప్రారంభ అభ్యాస వాతావరణం గణనీయంగా మెరుగుపడతాయి. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం కష్టపడుతున్న దామచర్ల సత్య

**నేలపాటి బ్రహ్మయ్య చౌదరి**



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 5)**

ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఒంగోలులోని ఆయన నివాసంలో కొండపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ నేలపాటి బ్రహ్మయ్య చౌదరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య చౌదరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు కోసం, కొండపి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న నాయకుడు దామచర్ల సత్య అని తెలిపారు. గత నాలుగు రకాలుగా తెలుగుదేశం పార్టీకి అన్ని రకాలుగా అండ దండలు అందిస్తూ నియోజకవర్గంలో మంత్రి స్వామి గెలుపులో కీలక పాత్ర పోషిస్తూ దామచర్ల సత్య కింగ్ మేకర్‌గా నిలిచారని కొనియాడారు. రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ ఎలా పనిచేస్తుందో ఉండప నియోజకవర్గంలో డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి – దామచర్ల సత్యలు ఇద్దరు కలిసి అభివృద్ధిలో ముందడుగులు వేయటం మంచి పరిణామం అని అన్నారు. దామచర్ల సత్య నమ్మిన వారికి అన్నీ తానై ముందుంటారని, డబుల్ ఇంజన్ సర్కార్ల డబుల్ యాక్షన్ చేసే నాయకులకు తగ్గ గుణపాఠం చెప్పడానికి వెనకాడనన్నారు. నియోజకవర్గంలో ఆ పార్టీలకు అతీతంగా అన్ని సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేవరకు దామచర్ల కుటుంబం, మంత్రి స్వామి అహర్నిశలు కృషి చేస్తారన్నారు. భావితరాల భవిష్యత్తు నాయకుడు దామచర్ల సత్య నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆ పరమేశ్వరుని కోరుకుంటున్నట్లు తెలిపారు. ముందుగా నెల్లూరు జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ స్వామి దేవస్థానం అర్చకులు స్వయంపాకుల మణికంఠ స్వామి ఆధ్వర్యంలో దామచర్ల సత్యకు శుభాశీస్సులు అందించారు. అనంతరం మణికంఠ స్వామి లక్ష్మీనరసింహస్వామి చిత్ర పటాన్ని బహుకరించి దామచర్ల సత్యను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండవ మాధవ, షేక్ గఫుర్, ఆరికట్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార కుటుంబాలకు అండగా నిలుస్తాం

**మాజీ మంత్రి కాకాణి**





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 5)**

సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు మండలం, కృష్ణపట్నం పంచాయతీలోని మత్స్యకార గ్రామమైన ఆర్కాట్ పాళెం గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి మత్స్యకారులకు జగన్మోహన్ రెడ్డి అన్ని విధాలా అండగా నిలుస్తే, చంద్రబాబు మోసం చేసేందుకు సిద్ధపడుతున్నాడు. మత్స్యకార కుటుంబాలకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నారు. చంద్రబాబు నాయుడు మత్స్యకార కుటుంబాలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కాడు. చంద్రబాబు 2014 ఎన్నికల్లో మత్స్యకార గ్రామాల్లో రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్న వాగ్దానం నెరవేరలేదు.చంద్రబాబు 2014 ఎన్నికల్లో మత్స్యకారులకు ఇచ్చిన మరో ప్రధాన హామీ డీజిల్ పై 50 శాతం సబ్సిడీ అంటూ, ఓట్లు దండుకొని అమలు చేయకుండా మొండి చెయ్యి చూపాడు. జగన్మోహన్ రెడ్డి గారు 2019 ఎన్నికల్లో వేటనిషేధ సమయంలో 4వేల రూపాయలు ఉన్న మత్స్యకార భృతిని 10వేల రూపాయలకు పెంచి, ప్రతి సంవత్సరం 10వేల రూపాయల చొప్పున మత్స్యకార భరోసా క్రమం తప్పకుండా, 5 సంవత్సరాల పదవీకాలంలో 50వేల రూపాయలు మత్సకారుల చేతిలో పెట్టాడు. చంద్రబాబు 10వేల భృతి 20వేలకు పెంచుతానని, తొలి సంవత్సరం ఇవ్వకుండా, మత్స్యకారులకు ఎగనామం పెట్టాడు. చంద్రబాబు ఈ బడ్జెట్లో మత్స్యకార భరోసా 20 వేల రూపాయలు ఇస్తానన్న నేపథ్యంలో, గత సంవత్సరం మత్స్యకార భరోసా బకాయి 20వేల రూపాయలతో కలిపి, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి 40వేల రూపాయల చొప్పున అందించాలని డిమాండ్ చేస్తున్నాం. మత్స్యకారులు వేటకు వెళ్లి దురదృష్టవశాత్తు గల్లంతు అయితే పరిహారం 10 లక్షలకు పెంచిన ఘనత జగన్మోహన్ రెడ్డిదన్నారు. చంద్రబాబు నాయుడు లాగా డీజిల్ సబ్సిడీ 50 శాతం ఇస్తానంటూ మోసం చేయకుండా, మత్స్యకారులకు లీటరు డీజల్ కు తొమ్మిది రూపాయల చొప్పున సబ్సిడీ, డెడికేటెడ్ పెట్రోల్ బంక్‌ల ద్వారా నేరుగా అందించాడు. మత్స్యకారుల కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచేందుకు 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ లాండింగ్ సెంటర్లు, 4 పోర్టులు జగన్మోహన్ రెడ్డి గారి హయాంలో నిర్మాణానికి నోచుకోవడం మత్స్యకారులకు వరం.అధికారంలో ఉన్నా, లేకున్నా కుటుంబ సభ్యులు లాంటి మత్స్యకారులను ఏనాడు విడిచిపెట్టను. జగన్మోహన్ రెడ్డి హయాంలో ఎన్నో సంవత్సరాలుగా పంపిణీకి నోచుకోని మత్స్యకారేతర ప్యాకేజీని ముత్తుకూరు మండలంలోని ప్రతి కుటుంబానికి 25 వేల రూపాయల లెక్కన పంపిణీ చేయించామని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి మంచి మనసుతో మత్సకార కుటుంబాలకు కూడా మత్స్యకారేతర ప్యాకేజీ 25 వేల రూపాయలు ఇవ్వడానికి సమ్మతించిన మంచి మనిషి.మత్స్యకార కుటుంబాలకు అధికారం, పదవులతో సంబంధం లేకుండా, అన్ని విధాలా అండగా నిలుస్తాం. మత్స్యకార కుటుంబాలకు ఏ సమస్య వచ్చినా ముందు నిలబడి పరిష్కరించేందుకు ప్రయత్నించడంతోపాటు, అవసరమైతే పోరాటాలు చేయడానికైనా సిద్ధమన్నారు. అదేవిధంగా ఆర్కాట్ పాళెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు అక్కయ్య అంకయ్య తల్లి లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు కాకాణి.



## విశాఖ ఎయిర్ పోర్టు రోడ్డులో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు
### అసెంబ్లీలో మంత్రి నారాయణ వెల్లడి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 5)**

విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్ రోడ్డులో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టనున్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వెల్లడించారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా



సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ విశాఖ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో ట్రాఫిక్ ను నియంత్రించేందుకు మెట్రో రైల్ ప్రాజెక్టును ప్రపోజ్ చేయడం జరిగిందని, అలాగే 15 రోడ్లను ఇంటర్నల్‌గా ప్లాన్ చేశామన్నారు. మొదటిది మెట్రో రైల్ ప్రాజెక్టు మొత్తం 36.5 కిలోమీటర్లు ఉండగా దీనిపై కేంద్రానికి నివేదికలు పంపడం జరిగిందని, త్వరలో మంజూరు చేయించుకుని పనులు ప్రారంభిస్తామన్నారు. ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ ను నియంత్రించవచ్చని మంత్రి వెల్లడించారు ఇందుకు నాలుగు సంవత్సరాలు పట్టే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. అలాగే రెండవది ఎయిర్‌పోర్ట్ కు వెళ్లే ఏహెచ్ 45 ఓల్డ్ హైవే నుండి ఎన్ హెచ్ 16కు 15 రోడ్లకు గాను ఆరు రోడ్లు పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మొత్తం 29.4 కిలోమీటర్ల మేర ఆరు ప్రాంతాల నుండి రోడ్లు వస్తాయని ఈ రోడ్లు ఒకటిన్నర సంవత్సరంలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

## కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ఆకస్మిక తనిఖీ







**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, మార్చి 5)**

మండలంలోని రావేళ్లవారిపాలెం కస్తూరిభా గాంధీ బాలికల విద్యాయాన్ని ప్రకాశం జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.అలాగే ఉపాధ్యాయులకు కొన్ని ముఖ్యమైన విషయాలను తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, చక్కగా అర్ధమయ్యే విదంగా భోదన ఉండాలని తెలియజేయడం జరిగింది. అన్ని పరిసరాలను పరిశీలించి చాలా బాగున్నాయి అని, ఇంకా మంచిగా ఉండేలా చూడండి అని ప్రిన్సిపాల్‌కి తెలియజేయడం జరిగింది. వర్కర్స్‌ని కూడా మంచిగా పని చేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి కుళాయి పనులు పరిశీలించిన టీడీపీ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 5)**

మండలంలోని దాసల్లపల్లి పంచాయతీలో జల జీవన మిషన్ కింద ఇంటి కుళాయి పనులు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి ఆదేశాల ప్రకారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి సహకారంతో దాసల్లపల్లి పంచాయతీ గ్రామపార్టీ అధ్యక్షుడు గట్లా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ ఇన్చార్జి యాల్లవుల రమణయ్య అధ్యక్షతన పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బూత్ కన్వీనర్ కుందురు శ్రీనివాసరెడ్డి, ఎస్సీ నాయకులు చీకటి వెంకటసుబ్బయ్య, బొజ్జాయేసు జయరావు, సదా ఈశ్రయేలు, ఏసు రాజు, బీసీ నాయకులు పగ్గాల మల్లిఖార్జున, వైస్ సర్పంచ్ కె శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ కె తిరుపతిరెడ్డి, జివి నారాయణరెడ్డి, జి వెంకటేశ్వరరెడ్డి, నారాయణ, జి తిరుపతిరెడ్డి, జి లక్ష్మీనారాయణ, జి కొండారెడ్డి, జి చిన్నయ్య, గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు. తమ గ్రామానికి నీటి సమస్య తీర్చినందుకు ఎమ్మెల్యేకు, ఎస్టీఆర్‌కి కృజ్ఞతలు తెలిపారు.

## ఉలవపాడు సెక్టార్ 4 అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 5)
మండల కేంద్రమైన ఉలవపాడు సెక్టార్- 4 అంగన్వాడి కేంద్రంలో బుధవారం సిడిపిఓ టి.అరుణ ఆదేశాల మేరకు సూపర్వైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో ఈసీసీఈ డే (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోపపోషణ గల పిల్లలను గుర్తించడం జరిగింది. వారికి ఎత్తులు బరువులు



తీయడం జరిగింది. ఆ పిల్లల యొక్క తల్లులకు ఆరోగ్యం పరిశుభ్రత పిల్లల యొక్క పెరుగుదల గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. లోప పోషణ గల పిల్లలు ఎలాంటి ఆహారం తీసుకోవాలి ఎలాంటి వ్యాయామం చేయాలో వివరించారు. పిల్లలు ఎందుకు లోప పోషణతో ఉన్నారు తల్లులు ద్వారా వివరాలు స్వీకరించి పిల్లలతో ప్రీ స్కూల్ యాక్టివిటీస్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కె . కోటేశ్వరీ, ఆశ వర్కర్ టి. సుజాత తల్లులు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణిని కలిసిన కొండ్రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 5)
జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డిని నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణిని జిల్లా పార్టీ కార్యాలయంలో కలిసి పలు అంశాల పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్ ఉన్నారు.

## 6వ తేదీలోపు ఈ పంట నమోదు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి







(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 5)
మండలంలోని నెన్నూరుపాడు, గుర్రపడియ, పెరిదేపి, ముప్పరాజుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్ర మాన్ని కొండపి మండల వ్యవసాయాధికారి డి విజయకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్‌కు సంబంధించి పంటలు సాగు చేస్తున్న రైతులు పంట నమోదు , ఈకేవైసీను మార్చి 6వ తేదీ లోపు పూర్తి చేసుకోవాలని తెలియచేశారు. అదేవిధంగా గ్రామ వ్యవసాయ సహాయకులు పంట నమోదు చేసిన వివరములు 7 నుంచి 11వ తేదీ లోపు గ్రామసభలు నిర్వహించి పంట నమోదు జాబితాను ప్రదర్శించాలన్నారు. 13 నుంచి 18వ తేదీ లోపు పంట నమోదు వివరములలో ఏమైనా అభ్యంతరములు ఉన్నచో రైతులు తెలిపిన, ఆ వివరములు సరిచేసి 22 వ తేదీన తుది జాబితాను రైతు సేవా కేంద్రం నందు ప్రదర్శించడం జరుగుతుంది అని తెలిపారు. అదేవిధంగా భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందిన, ప్రభుత్వం వారు అందించే అన్ని రకాల పథకాలకు అర్హులు అవుతారని తెలియచేశారు. ఈ కార్యక్రమములో గ్రామ వ్యవసాయ సహాయకులు కె శ్రీకాంత్, హెచ్ జ్యోష్ణ, కె వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డికి ఏ వ్యవస్థ మీద అవగాహన లేదు

### మాటల ప్రభుత్వం కాదు..చేతల ప్రభుత్వం
### జగన్ వ్యాఖ్యలపై మంత్రి నారాయణ మండిపాటు
### అన్ని శాఖల అధికారులతో కలెక్టరేట్లో మంత్రి నారాయణ రివ్యూ





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 5)
జగన్‌రెడ్డికి ఏ వ్యవస్థ మీద అవగాహన లేదని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కే కార్తీక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్డీఓ వంశీకృష్ణ ,పలువురు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశంలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రజలపై ఒక్క పైసా భారం వేయమన్నారు. జగన్మోహన్ రెడ్డి మాటలు వింతగా ఉన్నాయన్నారు. ఆయన మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం. జగన్మోహన్ రెడ్డికి ఏ వ్యవస్థ మీద అవగాహన లేదన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 5, ఎకరాల్లో రాజధాని నిర్మాణానికి 64 వేల కోట్ల ఖర్చు చేస్తున్నామన్నారు. ఇందులో ప్రజల కట్టే టాక్స్ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకునే ప్రసక్తే లేదన్నారు. సీఎం ఆదేశాలతో అమరావతి నిర్మాణానికి ఫైనాన్షియల్‌గా చాలా చక్కటి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. సాక్షి పత్రికలో కోర్టు జడ్జిల భవనాల నిర్మాణానికి రూ.10 వేలు చ.అడుగుఅని తప్పుడు రాతలు రాశారు. కావాల్సింది రూ.4,600 మాత్రమేనన్నారు. ప్రతిదీ ఎస్ ఎస్ ఆర్ రేట్ల ప్రకారమే టెండర్లు పిలుస్తున్నాం. హాట్కో, వరల్డ్ బ్యాంక్ , ఏడిబి 15 ఫైనాన్స్ కమిషన్ తదితర సంస్థల నుంచి అప్పుగా ఆర్థిక వనరులు పుష్కలంగా వస్తున్నాయన్నారు. నెల్లూరులో అన్ని శాఖల అధికారులతో మాట్లాడానన్నారు. పెన్నా బ్రిడ్జి నిర్వాసితులకు కొందరికి టీడ్కో ఇల్లు మరికొందరికి రెండు సెంట్లు స్థలమిచ్చామన్నారు. ఎన్నికల ముందు వైసిపి ప్రభుత్వం ప్రజలకు దొంగ పట్టాలిచ్చిందన్నారు. వాటిపై అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమగ్రంగా చర్చిస్తున్నామన్నారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుంటే వాటిని అందరికీ అంది ఎలా చర్యలు తీసుకుంటామన్నారు. నెల్లూరులోని 54 డివిజన్లో అందరికీ పట్టాలు అందేలా చూస్తామన్నారు. నేనే వస్తా నేనే ఇస్త, ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామన్నారు. నెల్లూరు నగరంలో బీసీ భవన్ , అంబేద్కర్ భవన్ కాపు భవన్‌లకు గత వైసిపి ప్రభుత్వం శంకుస్థాపన చేసి ఐదేళ్లుగా పట్టించుకోలేదన్నారు. ఆయా భవన నిర్మాణాలను నేను పూర్తి చేసి చూపిస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి మాది బీసీల ప్రభుత్వమని, ఎస్సీ ,ఎస్టీల ప్రభుత్వమని మొసలి కన్నీరు కార్చారు. ఆయా భవనాలను ఎందుకు పూర్తి చేయలేదు ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నెల్లూరు దోమల రోహిత నగరంగా మార్చేందుకు త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామన్నారు. రామిరెడ్డి కాలువ ఉయ్యాల కాల్వ వంటి వాటికి పైకప్పులు పూర్తి చేసి దోమలు రాకుండా చూస్తామన్నారు. 2014 -నెల్లూరులో 100 పార్కులను అభివృద్ధి చేసామన్నారు. పట్టించుకోక పరికరాలన్నీ తుప్పుపట్టి మూలం పడ్డాయి . వి ఆర్ హై స్కూల్ ను వచ్చే విద్యా సంవత్సరం నుండి మళ్లీ ప్రారంభిస్తామన్నారు. అత్యాధునిక హంగులతో విఆర్ హై స్కూల్‌ను తిరిగి ప్రారంభిస్తామన్నారు. అందుకు అవసరమైన పనులు ఈనెల 15 నుండి ప్రారంభిస్తామన్నారు. మాది మాటల ప్రభుత్వము కాదు చేతల ప్రభుత్వమని నిరూపిస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

## శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

### నెల్లూరు ఇంచార్జ్ ఆర్డీఓ వంశీకృష్ణ




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 5)
శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని నెల్లూరు ఇంచార్జ్ ఆర్డీఓ వంశీకృష్ణ కోరారు. ఈ నెల 9 నుండి 20వ తేదీ వరకు జరుగనున్న తల్పగిరి రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణకు సమన్వయ కమిటీ సమావేశం బుధవారం దేవాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులకు వారికి కేటాయించిన విధులను భాద్యతతో నిర్వహించవలసిందిగా సూచించారు. ఇటువంటి పండుగల సందర్భంలో బాధ్యతలు నెరవేర్చడం స్వామి వారి సేవ చేయడం గానే భావించాలన్నారు. ముఖ్యంగా శాఖల మధ్య సమన్వయం ఎంతోఅవసరమన్నారు. దేవాలయ పరిసరాలు పరిశుభ్రంగాఉంచేందుకు మున్సిపల్ శాఖ పారిశుధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. అలాగే గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా రథోత్సవం, తెప్పోత్సవం జరిగే రోజుల్లో విశేషంగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని , ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే నిరంతర విద్యుత్ సరఫరాకు, రథోత్సవం రోజున కరెంటు తీగలతో ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. తెప్పోత్సవం జరిగే రోజున బోట్లను, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చలువ పందిళ్ళు, మంచినీటి వసతి, విద్యుత్ దీపాలంకరణను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని ఆలయ ఈవో శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పీ సింధు ప్రియ, దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసులు, స్థానిక నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## చిన్న చిన్న కారణాలతో మెమోలు ఇస్తున్నారు

### ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 5)
డీఈవోలు టీచర్లను పెడుతున్న ఇబ్బందులు, చేస్తున్న అవినీతి గురించి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కొన్ని ఆధారాలను ఇవ్వడంతో పాటు విచారణ చేయాలని శాసన మండలిలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా అమరావతి ఏపీ శాసనమండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి మాట్లాడుతూ అమాయక టీచర్లకు, సిబ్బందికి సంబంధిత డీఈవోలు చిన్న చిన్న కారణాలతో విపరీతంగా మెమోలు ఇస్తున్నారు. స్వలాభం కోసం విపరీతంగా వారిని వేధిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ఇందులో అనేకమందిని అకారణంగా సస్పెండ్ చేసి ఇబ్బంది పెట్టారు, పెడుతున్నారు. ఈ సమాచారన్ని జిల్లాల వారీగా తెప్పించి చర్యలు తీసుకోవాలని కోరారు. అనేక డీఈవో, ఎంఈవో ఆఫీసులలో అనధికార వ్యక్తుల ప్రమేయం ఎక్కువ అయి ఉపాధ్యాయులను వేధిస్తున్నారని, ప్రధానంగా ఎప్పుడూ లేని విధంగా ఇటీవల ఎమ్మెల్యేల యొక్క రాజకీయ పార్టీ ఆఫీసులలోనే డీఈవోలు, ఎంఈవోలు సమీక్షా సమావేశలు నిర్వహించి రాజకీయ నాయకులు ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తున్నారు. దీని ద్వారా ప్రజలలో, ఉపాధ్యాయులలో తీవ్ర అసహనం కలుగుతుందన్నారు. దీని మీద రిపోర్ట్స్ తెప్పించగలరని కోరారు. ప్రైవేట్ స్కూల్స్ గుర్తింపుతో పాటు తనిఖీలు పేరుతో డీఈవోల అవినీతి పెరిగిపోయింది అని ప్రైవేట్ స్కూల్స్ ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ఈ నాలుగు అంశాల మీద రాష్ట్ర స్థాయిలో ఎంక్వయిరీ చేయించి, సరైన నివేదిక తెప్పించుకొని తప్పు చేసిన వారి మీద చర్యలు తీసుకుని విద్యా వ్యవస్థ పవిత్రతను కాపాడమని చంద్రశేఖర్ రెడ్డి కోరారు.

# 24 గంటల్లోనే రైతులకు ధాన్యం డబ్బులు జమ

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆనంద్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 5)
24 గంటల్లోనే రైతులకు ధాన్యం డబ్బులు జమ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. జిల్లాలో పక్కాగా భూముల రీ సర్వే ప్రక్రియ చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు మద్దతు ధర కల్పించి 24 గంటల్లోనే ధాన్యం డబ్బులు జమ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. బుధవారం మనుబోలు మండలం పిడూరు, మనుబోలులో జిల్లా కలెక్టర్ పర్యటించారు. తొలుత పిడూరు గ్రామంలో నిర్వహిస్తున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. రీ సర్వే పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడుతూ రీ సర్వే సమాచారం మీకు అధికారులు చెప్పారా... మీ సమక్షంలో భూమికి కొలతలు వేసి హద్దులు చూపించారా... ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. రైతులందరూ కూడా రీసర్వే పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మనుబోలు తాసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేసి రీ సర్వే దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం మనుబోలు రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, తేమ శాతాన్ని ఎలా నిర్ధారిస్తారో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ రైతులందరూ కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యం విక్రయించి, సకాలంలో డబ్బులు పొందాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైస్ మిల్లర్లతో కూడా మాట్లాడినట్లు చెప్పారు. రైతులందరూ ధాన్యం ధర నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని మరోసారి సూచించారు. ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి జాయింట్ కలెక్టర్ నిరంతరం వీటిని పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. దళారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు విక్రయించుకోవాలని అన్నదాతలకు పిలుపునిచ్చారు. అలాగే జిల్లాలో 33 గ్రామాల్లో భూముల రీ సర్వే చేపడుతున్నామని, పక్కాగా రైతుల భూములకు హద్దులు నిర్ధారించేందుకు రెవెన్యూ బృందాలు గ్రామాల్లో పనిచేస్తున్నాయని చెప్పారు. రీసర్వే సమస్యలను కూడా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట మనుబోలు తహసీల్దార్ సుబ్బయ్య, ఏవో జహీర్, ఆర్ ఐ శ్రీకాంత్, వీఆర్ఓ శ్రీనివాసులు, సర్వేయర్ సోనియా, డిటి మంజుల, తదితరులు ఉన్నారు.

# 11 అంకెల రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలి

## కంది రైతులకు సూచనలు చేసిన ఏఓ వెంకటేష్






**(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, మార్చి 5)**

మండలంలోని గార్లపేట, వేమవరం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుతం కంది కోతలు ముమ్మరంగా జరుగుతున్న నేపథ్యంలో రైతుల పండించిన కందులను ప్రభుత్వమే క్వింటాలకు రూ.7550 చెల్లించి కొనుగోలు చేస్తుందని రైతులకు తెలియజేశారు. ముందుగా రైతులు రైతు సేవా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద కందులు కొనుగోలుకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. కందులు కొనుగోలు చేసిన తర్వాత రైతులకు నేరుగా వారి యొక్క అకౌంట్ లో 48 గంటల్లోనే డబ్బులు జమ అవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పిఎం కిసాన్ లబ్ధిదారులు ఇంకా ఎవరైనా 11 అంకెల రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోని వారు గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద 11 అంకెల విశిష్ట నెంబరు కోసం నమోదు చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఉద్యానవన విస్తరణాధికారిణి ధనలక్ష్మి మాట్లాడుతూ మిరప పంటలో కోతకు 20 రోజులు ముందు ఎటువంటి పురుగుమందులు పిచికారి చేయకూడదని, పూర్తిగా వచ్చిన కాయలనే కోయాలని, మిరప కోతను 3 నుంచి 4 కోతలలోనే పూర్తి చేయాలని, కోసిన కాయలను టార్పాలిన్ మీద పలుచగా వేసి తరచూ తిప్పుతూ ఆరబెట్టుకోవాలని, కాయలలోని తేమశాతం 11% వచ్చేవరకు ఆరబెట్టుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీను, కోటేశ్వరరావు గ్రామ వ్యవసాయ సహాయకులు స్టీఫెన్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# తాళ్లూరి రామారావు, గురజాల రాజేశ్వరరావులకు సత్కారం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 5)**

పట్టణంలోని బ్రహ్మయ్య తోట ఎంప్లాయిస్ నగర్ నందు ఎం.ఈ.ఎఫ్, ఎం.ఆర్.పి.ఎస్ పొదిలి మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్-2024 , స్టేట్ విద్యా భూషణ్ అవార్డ్-2025లతో సత్కారం పొందిన తాళ్లూరి రామారావుకి, కార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఉత్తమ సేవలందించి జిల్లా ఉత్తమ సేవా పురస్కారం-2025తో సత్కారం పొందిన గురజాల రాజేశ్వరరావులకు ఆత్మీయ అభినందన సభను ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య పొదిలి మండల అధ్యక్షులు గాలిముట్టి రమేష్, గౌరవ అధ్యక్షులు గుర్రం మల్లిఖార్జున, మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జీలు గుంటూరి ఐజక్ బాబు,కిరణ్ కుమార్, స్థానిక ఏబీఎం చర్చి పెద్దలు గాలిముట్టి జోసెఫ్,గొల్లపూడి జాన్ మృత్యుంజయరావు, పలువురు వక్తలు మాట్లాడుతూ వారిరువురు చేసిన సేవలను కొనియాడి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ మహిళ ప్రతినిధులు కిరణ్మయి, షకీలా, పాల్గొన్నారు.

# 6న ఉచిత వైద్య శిబిరం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 5)**

ప్రతి నెల మొదటి గురువారం జరుగు ఉచిత వైద్య శిబిరంలో భాగంగా ఈ నెల 6వ తేదీ గురువారం ఉదయం ఒంగోలు గుంటూరు రోడ్డులోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు హాస్పిటల్‌లోని అన్ని డిపార్ట్ మెంట్‌ల నుంచి అన్ని రకాల వ్యాధులకు ఓపీ ఉచితంగా చూడబడుతుందన్నారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగే ఈ వైద్య శిబిరంలో ఎముకలు, కీళ్లు, నరములు, స్త్రీల సమస్యలు, గర్భిణీ స్త్రీల సమస్యలు, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ సమస్యలు, ఊపిరితిత్తులు, దంత సమస్యలు, చిన్న పిల్లల వ్యాధులు, ఫిజియో థెరపీ సమస్యలు, దగ్గు, నెమ్ము, ఆయాసం, ఛాతి సమస్యలు, బిపి, షుగర్, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు, కొలెస్ట్రాల్, గుండె, కిడ్నీ, లివర్ సమస్యలు, మెదడు, పక్షవాతం, ఫిట్స్ , మొదలగు వ్యాధులకు ఉచితంగా చూడబడుతుందన్నారు. ఉచిత ఓపీతో పాటు బీపీ, షుగర్, థైరాయిడ్ , ఈసీజీ, గర్భిణీ స్త్రీలకు అల్ట్రా సౌండ్ స్కాన్, ఎముకల సాంద్రత పరీక్ష, పీఎఫ్టీ , హిమోగ్లోబిన్, లాంటి వివిధ 11 రకాల విలువైన పరీక్షలు ఉచితంగా చేయబడుతుందన్నారు. ప్రతి నెల మొదటి గురువారం మన శ్రీరామ్ హాస్పిటల్లో జరిగే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రకాశం జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలు, సలహాలు, సందేహాల కోసం శ్రీరామ్ హాస్పిటల్ 24/7 హెల్ప్ లైన్ నంబర్ 8184828282 నందు సంప్రదించాలని కోరారు.

# పెద్దరెడ్లని నమ్మితే నిండా ముంచేశారు

### న్యాయం చేస్తామని నమ్మించి.. చివరకు ద్రోహం చేశారు
### మా భూముల పట్టాలు మాకిచ్చిస్తే మా పాట్లు మేం పడతాం
### మా లాంటి గిరిజనులను మోసం చేయడం ప్రభాకర్‌రెడ్డి, కోదండరెడ్డికి కరెక్టేనా
### మీడియా వద్ద గోడు వెల్లబోసుకున్న లింగంగుంట గిరిజన కాలనీ వాసులు




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 5)**

అమాయకులైన తమ లాంటి గిరిజనులను మోసం చేయడం పెద్దరెడ్లకు తగదని, ఆరుగుంట ప్రభాకర్ రెడ్డి మాకు భూములు చూపిస్తే ఆనందపడ్డాం. .ఏడుగురికి పట్టాలు ఇస్తే సంతోషించాం, ఒక రోజు సర్వేయర్, వీఆర్వోలను పిలిపించి సర్వే చేయించి 6.21 ఎకరాల భూములు చూపించారు. భూముల్లో మేం గాడిలు కొట్టుకుని, గుడిసెలు వేసుకున్నాం.తర్వాత ఆ భూములను స్వాధీనం చేసుకున్న వ్యక్తి పోలీసు కేసు పెట్టాడు. ప్రభుత్వం మాకు ఇచ్చిన భూములని చెప్పాం..పట్టాలు కూడా చూపించాం. తెల్లారి మల్లి మాతో గొడ్లు కొట్టించారు..గొడవైన అనంతరం ఇంటికి వెల్లిపొమ్మన్నారు. 10 రోజుల తర్వాత ప్రభాకర్ రెడ్డి మమ్మల్ని మళ్లీ పిలిపించి కోర్టుకు పోవాలని చెప్పాడు. కోర్టు ఖర్చులకు మనిషికి రూ.10 వేలు ఇవ్వమన్నాడు. మా మంచి కోసం చేస్తున్నాడని నమ్మేశాం..ఇదే క్రమంలో ఒకరోజు పట్టాలు తెమ్మని చెప్పాడు.పట్టాలు, ఫొటోలు తీసుకునిపోయిన తర్వాత కాగితాలపై వేలిముద్రలు, సంతకాలు పెట్టించుకున్నాడు. మద్రాసులో బాజ్జీ కేసు వేశాడని, తాము వెళ్లి లాయర్‌ను పెట్టి పట్టాలిస్తామని నమ్మించారు. ఏ పూటకు ఆ పూట కూలిచేసే బతికే మేం రూ.10 వేలు ఎలా కట్టగలమని ప్రాధేయపడ్డామన్నారు. ప్రభుత్వంలో మా రెడ్లే పెత్తనం చేస్తున్నారు కాబట్టి న్యాయం జరుగుతుందని నమ్మామన్నారు. తీరా ఇప్పుడేమో ప్రభాకర్ రెడ్డి, కోదండరెడ్డి తమకేం తెలియదని చెబుతున్నారు. మా దగ్గర అన్నీ తీసుకుని ఈ రోజు తెలియదంటే ఎట్లా మమ్మల్ని కాపాడేదెవరు..మా భూములు మాకు ఎలా దక్కుతాయి పెద్దమనిషులని నమ్మితే ఇలా మోసం చేయడం కరెక్టేనా అని ప్రశ్నించారు. వీళ్ల నిర్వాకం వల్ల మా గిరిజనుల మధ్య తగాదాలు వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. మా ఒరిజినల్ పట్టాలు మాకిచ్చిస్తే..మా పాట్లు మేం పడతామన్నారు.

# వైద్య అధికారుల ద్వారా ఫీవర్ సర్వే








**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మార్చి 5)**

మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో కాకర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తేజ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ జి.కృష్ణ పీస్ ఆరిఫ్ హెల్త్ సూపర్వైజర్ శ్రీకాంత్ ప్రతి ఇంటింటికి వెళ్లి పరిశీలించి లార్వా నిల్వ ఉన్న నీళ్లు లేకుండా పారపోశారు. కాలవల్లో పూడిక తీయించడం, ఏబేట్ ద్రావణం పిచికారి చేయించడం జరిగింది. గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించి మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, బోధకాలు, మెదడువాపు గురించి జాగ్రత్తగా గురించి ప్రజలకి అవగాహన కల్పించారు. దోమతెరలు వాడుకోవాలని చెప్పారు. కొబ్బరి బోండాలు, పాత టైర్లు, పనికిరాని కూలర్లు, మూత లేని వాటర్ ట్యాంకులు, ఫ్రిజ్లో వాటర్ నిల్వ లేకుండా చూసుకోవాలని తెలియపరిచారు. ఇంటింటికి తిరిగి పరిసరాల పరిశుభ్రత గురించి కరపత్రాలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లేశ్వరస్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 5)**

మండలంలోని మణికేశ్వరం గ్రామంలోని ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయ హుండీ కానుకలకు బుధవారం సిబ్బంది లెక్కింపు నిర్వహించారు. మార్చి 2024 నుండి ఈ ఏడాది మార్చి 05 వరకు సంబంధించి లెక్కింపు జరిగింది. మొత్తం ఆదాయం రూ.1,31,828 వచ్చాయని దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ యం వెంకటేశ్వరరావు, ఆలయ ఈవో గుంటుపల్లి వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు నేత షేక్ కరిముల్లా, లగ్గిశెట్టి అంజయ్య, అర్చకులు లక్ష్మీనారాయణ, అటెండర్ రామయ్య పాల్గొన్నారు.

# వీరేపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశంకు ఆన్‌లైన్ దరఖాస్తులకు ఆహ్వానం

### ప్రిన్సిపల్ పి శ్రీనివాసరావు




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 5)**

మండల పరిధిలోని వీరేపల్లి ఆదర్శ పాఠశాల 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశాల కోసం 28-02-2025 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. మోడల్ స్కూళ్లలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో ఉచిత విద్యను అందించబడుతుందన్నారు. ప్రవేశ పరీక్షకు ఓసీ, బీసీ విద్యార్థులు రూ.150, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75 చొప్పున పరీక్ష ఫీజు చెల్లించాలి. ఏప్రిల్ 20న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆదర్శ పాఠశాల వీరేపల్లిలో తెలుగు/ఇంగ్లీష్ మీడియంలో 5వ తరగతి సిలబస్‌లో ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఓసి, బిసి విద్యార్థులు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టి విద్యార్థులు కనీసం 30 మార్కులు సాధించాలి. ఆబ్జెక్టివ్ విధానంలో ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. మెరిట్ ఆధారంగా రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు. 01-09-2013 నుండి 31-08-2015 మధ్య ఓసి .బిసి విద్యార్థులు, 01-09-2011 నుండి 31-08-2015 మధ్య జన్మించిన ఎస్సీ ,ఎస్టి విద్యార్థులు అర్హులుగా పేర్కొన్నారు. వీరు సంబంధిత జిల్లాలో 2022-23, 2023-24 విద్యా సంవత్సరాల్లో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదివి ఉండాలన్నారు. ఇతర వివరాలకు పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. సెల్ నంబర్ 9542796605, 7989626991, అప్లికేషన్ చివరి తేది: 30-3-2025గా పేర్కొన్నారు. ఏపీ ఎంఎస్. ఏపీసి ఎఫ్ ఎస్ ఎస్. ఇన్. సైట్ నందు అప్లై చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఏపీ మోడల్ స్కూల్ తెలిపారు.

# క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడిగా సన్నెపోగు సుందరరావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 5)**

తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గపు ప్రజలకు యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కృతజ్ఞత కలిగి ఉన్నాడు. సామాన్యులతో కలిసిపోతున్నాడు. ఈ ప్రాంతపు ప్రజల అవసరాలు నిత్యము తెలిసికొని, వారి అవసరతల్లో మమేకమై వుంటున్నాడు. ఈ క్రమంలోనే వైసీపీ యర్రగొండపాలెం నియోజక క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులుగా సన్నెపోగు సుందరరావును ఎమ్మెల్యే తాటిపర్తి ఎంపిక చేశారు. సుందర రావు ఎన్నో సంవత్సరాల నుండి నియోజక వర్గంలో పాస్టర్ల ఫెల్లోషిప్ అధ్యక్షునిగా వున్నాడు. మంచి సౌమ్యుడు. మృధుస్వభావి. అందరిని నవ్వుతూ పలకరించే వాడు. అవసరాలలో వున్న వారిని ఆదుకొనే మనస్థత్వం గల వాడు. ఇటువంటి మంచి మనసు గల వ్యక్తిని వైసీపీ నియోజక వర్గ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షునిగా ఎన్నిక చేసి అధికారికంగా గుర్తించిన ఎమ్మెల్యే తాటిపర్తికి నియోజక వర్గంలో ఉన్న పాస్టర్స్ అందరూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ప్రకాశం జిల్లా సెక్రెటరీ యాక్టివిటీ సభ్యులు సన్నెపోగు సుందరరావుకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగా ప్రసాద్ మాట్లాడుతూ తాటిపర్తి చంద్రశేఖర్ మునుపెన్నడూ లేని విధముగా వైసీపీని బలోపేతం చేయటానికి, సేవా దృక్పథం వున్నవారిని గుర్తించి, వారిని ఎన్నుకొని మంచి, మంచి పదవులు ఇస్తూ తనకంటూ ఒక ముద్ర వేయించుకొని ముందుకు వెళుతున్నాడని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. సుందరరావు మాట్లాడుతూ నన్ను నమ్మి, నాకు ఈ బాధ్యత అప్పగించిన ఎమ్మెల్యేకు నేను రుణపడి వుంటాను. నాకు అప్పగించిన బాధ్యతను నేను గుర్తించి నా వంతు కృషి నియోజక వర్గంలో ఉన్న క్రిస్టియన్ మైనారిటీ వారికి నిత్యము అందుబాటులో ఉంటానని అభయమిస్తున్నాను. ఈ కార్యక్రమంలో సింగా ప్రసాద్, ఏయంసి వైస్ చైర్మన్ కొర్రప్రోలు జయరావు, ముటుకూరి రాజకుమార్ వైసీపీ, పల్లె జాన్, దేగల అవినాష్, పాస్టర్స్ పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి

## స్పెషల్ అధికారి డి వరలక్ష్మీ

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 5)

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో డాక్టర్ సుజాత అధ్యక్షతన అధికారులకు సమావేశ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి డి.వరలక్ష్మీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పొన్నలూరు మండలంలో సచివాలయం పరిధిలో పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరు ఉదయాన్నే బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా వేయాలని ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, ప్రభుత్వం సూచించిన ప్రతి ఒక్క సర్వేలు ప్రతి ఒక్కరు పాల్గొని త్వరితగతిగా ప్రభుత్వం నిర్ణయించిన తేదీల్లోపు పూర్తిచేయాలని తెలిపేరు. ఎమ్మెస్ఎంఇ సర్వే, వర్క్ ఫ్రం హోం సర్వే, మిస్సింగ్ సిటిజన్ సర్వే, పి ఫోర్ సర్వే తప్పకుండా చేయాలని వీటితోపాటు స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా గ్రామపంచాయతీలో ప్రతి ఒక్క ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లు వాడకలోకి తేవాలని, గ్రామ పంచాయతీల తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి షెడ్డుకి





తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రెటరీ ల కు తెలియజేశారు. ఎంపీడీవో డాక్టర్ సుజాత మాట్లాడుతూ ఎంఎస్ ఎమ్ఎస్ సర్వే గురించి, హౌస్ హెల్డ్ జియో కోఆర్డినేటర్ సర్వే, మిస్సింగ్ సిటిజన్ సర్వే గురించి బయోమెట్రిక్ అటెండెన్స్, బీసీ కార్పొరేషన్ లోన్లు, ఆదరణ 3 మహిళ దినోత్సవం సందర్భంగా టైలరింగ్ ట్రైనింగ్ సంబంధించిన కుట్టు మిషన్లు సంబంధించిన వివరములు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇంజనీర్ రవికుమార్, ఈవో ఆర్ డి డి నాగేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 5)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎన్జీవో సంఘ భవనం నందు ప్రకాశం జిల్లాలోని మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలకు అన్ని శాఖల్లోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలను ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ పద్మజాతి ప్రారంభించారు. మహిళా ఉద్యోగులకు లెమన్ ,స్పూన్, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఆటల పోటీలను ఎన్జీవో సంఘ అధ్యక్షులు కామ్రేడ్ శరత్ బాబు ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి పర్యవేక్షించారు. ప్రకాశం జిల్లా మహిళా ఉద్యోగుల జిల్లా చైర్ పర్సన్ కామ్రేడ్ కోటేశ్వరమ్మ కన్వీనర్ శిరీష ఆటల పోటీలు నిర్వహించారు. రేపు టెన్నికాయిట్, సింగింగ్ కాంపిటీషన్, స్కిప్పింగ్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్ మొదలగు పోటీలు నిర్వహించడం జరుగుతుంది. మిగిలిన ఉద్యోగులందరూ కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ నాయకులు శివకుమార్, ఏడుకొండలు, ప్రసన్న, రామాంజనేయులు, విజయ్, రవితేజ, కరిముల్లా పట్టణ సంఘం అధ్యక్షులు మంజేష్, కార్యదర్శి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. ఆటల పోటీల్లో ఇరిగేషన్ శాఖ ఉద్యోగులు ఆడిట్ శాఖ ఉద్యోగులు వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది బీమా శాఖ ఇంకా అన్ని కార్యాలయాల మహిళా ఉద్యోగుల పాల్గొని విజయవంతం చేశారు.

# సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలి

## ప్రకాశం సమగ్ర శిక్షా కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 5)

డిసెంబర్ 20, 2023 తేదీన సమ్మె ప్రారంభించాం. ప్రభుత్వంతో సమ్మె బప్పందాలు జరిగిన తర్వాత జనవరి 10, 2024 తేదీన సమ్మె విరమించాం. నేటి వరకు ఉద్యోగుల కీలకమైన అంశాలు హెచ్ఆర్ పాలసీ అమలుకు కమిటీ, మినిమం ఆఫ్ టైం స్కేల్, వేతనాలు పెంపు, పార్ట్ టైం అనే పదం తొలగింపు ఈపీఎఫ్ అమలు, ప్రభుత్వ ఉద్యోగాలలో వెయిటేజీ, కారుణ్య నియామకాలు, నిర్దిష్టమైన జాబు చార్ట్, పదవి విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంపు, గ్రాట్యూటీ అమలు ఇతర ముఖ్య విషయాలు పెండింగ్‌లో ఉన్నాయి. వీటి పరిష్కారం కోసం పలుమార్లు వినతి పత్రం ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి చర్యలు లేవు. నేపథ్యంలో ఉద్యోగం తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కోరుతూ మార్చి 5వ తేదీన మరియు మార్చి 6 తేదీన మండల కేంద్రంలో, కేజీబీవీ స్కూల్స్ వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో సామూహిక నిరసన తెలియచెస్తున్నాం.ప్రపంచ మహిళ దినోత్సవం సందర్భంగా 8 తేదీన జిల్లా కేంద్రంలో మహిళా ఉద్యోగుల సమస్యలపై సదస్సు నిర్వహించి, తీర్మానం చేస్తున్నాం. మార్చి 11వ తేదీన విజయవాడ కేంద్రంలో నిరసన దీక్ష చేయలని రాష్ట్ర కమిటి నిర్ణయించింది. పై సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్యాణి అలాగే జిల్లా కమిటీ మెంబర్లు వినయ్ శ్రీదేవి, కుమారి, వసంత, రాణి, వెంకటరత్నం, సృజనరాణి, కవిత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సెక్టార్లలో ఈసీసీఈ డే కార్యక్రమం

## సిడిపిఓ టి అరుణ, సూపర్వైజర్ ఏ నాగలక్ష్మి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 5)

మండలంలోని ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలో గల వీరేపల్లి సెక్టర్ నందు సిడిపిఓ టి. అరుణ, సూపర్వైజర్ ఎ .విజయలక్ష్మి అధ్యక్షతనలో రామాయపట్నం రామాయపట్నం-1 చాకిచెర్ల-3, పెద పట్టపు రెడ్డిపాలెం, పెదపట్టపాలెం-వీరేపల్లి -1 అంగన్వాడి సెంటర్ల నందు ఈసీసీఈ డే (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లోప పోషణ గల పిల్లలను గుర్తించడం జరిగింది. , వారికి ఎత్తులు ,బరువులు తీయడం జరిగింది. ఆ పిల్లల యొక్క తల్లులకు ఆరోగ్యం పరిశుభ్రత పిల్లల యొక్క పెరుగుదల గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. లోప పోషణ గల పిల్లలు ఎలాంటి ఆహారం తీసుకోవాలి ఎలాంటి వ్యాయామం చేయాలో వివరించారు. పిల్లలు ఎందుకు లోప పోషణతో ఉన్నారు తల్లులు ద్వారా వివరాలు స్వీకరించి పిల్లలతో ప్రీ స్కూల్ యాక్టివిటీస్ ను నిర్వహించారు. అనంతరం సిడిపిఓ అరుణ పిల్లల యొక్క మెనూను పరిశీలించారు. అంగన్‌వాడీ సెంటర్ల నందు జరిగే సామూహిక వేడుకను గురించి వివరించారు. అలాగే గర్భవతి ఆహ్వానం, అను కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ టి. అరుణ, సూపర్వైజర్ ఏ నాగలక్ష్మి ,అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.










# దివ్యాంగ మహిళలకు సత్కారం

## ఆధ్యాత్మిక సమాజ సేవకురాలు బండిరెడ్డి రజిని




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 5)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా బుధవారం బాపట్ల పట్టణంలోని సోమేశ్వర స్వామి దేవస్థానం నందు బండ్రెడ్డి రజని దివ్యాంగ మహిళలకు శాలువా కప్పి, తాంబూలం, చీర, జాకెట్ అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రజని మహిళాశక్తి ఎనలేనిదని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రతి మహిళ తన కలలు నెరవేర్చుకునే స్వేచ్ఛను పొందాలని వివరించారు. అనంతరం దేవాలయంలో ప్రసాద వితరణ చేశారు.



# ఎంకే ఫైజీ అరెస్టు అప్రజాస్వామికం

## అబ్దుల్ సత్తార్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 5)

సోషియల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు ఎంకే ఫైజీని మనీ ల్యాండరింగ్ పేరుతో ఎన్‌ఫోర్స్ డిపార్ట్మెంట్ ఢిల్లీలో అరెస్టు చేయడం అప్రజాస్వామ్య చర్య అని జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ అధ్యక్షుడి అరెస్టుతో పార్టీ క్యాడర్ భయపడలేదని, అరెస్టు కాకపోతే ఆశ్చర్యం కానీ అరెస్టు చేయడం రాజకీయ కక్షలో భాగమన్నారు. గతంలో ఓటుకు నోటు, లిక్కర్ మాఫియా, ఆర్థిక నేరాలు చేసిన వారు మోడీ దగ్గర వంగి వంగి దండాలు పెట్టి ఎలక్ట్రోల్ బాండ్ల పేరుతో కోట్ల రూపాయలు ముడుపులు చెల్లించి తిరుగుతున్నారని, ఎస్‌డీపీఐ పార్టీ ఎక్కడ కూడా ఎమ్మెల్యేగా గెలవక పోయినా మోడీ అమిత్ షా లాభపడి మా పార్టీపై దాడులు చేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా వక్ఫ్ ఆస్తులను, చట్ట సవరణలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టిందని, దానివల్ల రాబోయే పార్లమెంటు సమావేశాలలో వక్ఫ్ బిల్లు కు మెజారిటీ రాదని తెలిసి సోషియల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు ఎంకే ఫైజీని రాజకీయ కక్షతో అరెస్టు చేశారని, ఇది బీజేపీ ప్రభుత్వానికి పతనం మొదలైందని, ఎంకే ఫైజీని బేషరతుగా విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా మార్కాపురం పర్యటనలో వక్ఫ్ బిల్లుపై కూటమి వైఖరిని బహిరంగంగా ప్రకటించాలని , ముస్లిమ్ సమాజానికి నష్టం జరిగితే రాబోయే స్థానిక ఎన్నికలలో ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అబ్దుల్ సత్తార్ జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలానా అసద్ , ఒంగోలు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాజా వలీ ,కందుకూరు అసెంబ్లీ అధ్యక్షుడు చాన్ బాషా పాల్గొన్నారు.

# ఘనంగా దామచర్ల సత్య జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 5)

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాంబశివరావు మాట్లాడుతూ సత్య ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి మండలంలో నాయకులు సత్యాకు బర్త్డే విషెస్ తెలియజేశారు. మండలంలో నాయకులు దామచర్ల సత్య ఆఫీసుకు వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాలు కప్పి మండల నాయకులు బర్త్డే విషెస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తానికొండ మహేంద్ర, మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, సన్నమూరి నరసింహ, దాసరి కృష్ణారావు, కంటూ గోపికృష్ణ, కాటూరి మాధవ రావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, పూర్లిమెట్ట కృష్ణమూర్తి,టిడిపి ఎస్టీ సెల్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరమ్మ, మన్యం రమణయ్య, దొంతేటి మధుబాబు, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, పల్లపోతు వెంకట్రావు, పల్లపోతు రమేష్ బాబు, తిరుపాలు, చిన్నపనాయుడు, కల్లూరి బాలకృష్ణరెడ్డి, మండల నాయకులు, టిడిపి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





